COMMISSIONERATE OF COLLEGIATE EDUCATION
TELANGANA, HYDERABAD

S.R.R. Govt. Arts & Science College(A)

Karimnagar

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల(స్వయం ప్రతిపత్తి) కరీంనగర్

# జిజ్ఞాస_JIGNASA _Student Study Project

# 2023-24

Submitted to:

**The Commissioner of Collegiate Education Telangana, Hyderabad**

**విషయం: తెలుగు**

**అంశం: కలమెత్తిన గీత కార్మికుడు - నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**పరిశోధక విద్యార్థులు**

| | | |
|---|---|---|
| Bairi Sampath | B.Sc. MPCs III Year | HT No: 210771724681017 |
| Paleti Shravan Kumar | B.Sc. MPCs III Year | HT No: 210771724681160 |
| Kothapelli Mithra | BSC MPC II Year | HT No: 2271724411005 |
| Gaddam Nithisha | BSc MPCS I Year | HT No: 2371724681043 |
| Kondapally Manasa | BSc MPCs I Year | HT No: 2371724681077 |
| Sundaragiri Nandhini | BSc MPCs I Year | HT No: 2371724681150 |

**పర్యవేక్షణ:**

**డా.కొత్తిరెడ్డి మల్లారెడ్డి**

అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం

Department of Telugu, S.R.R. Govt. Arts & Science College(A), Karimnagar

# CERTIFICATE

This is to certify that the "JIGNASA" students study project entitled ***"KALAMETTINA GITA KARMIKUDU NERELLA SRINIVAS GOUD"*** has been carried out by **BAIRI SAMPATH, PALETI SHRAVAN KUMAR, KOTHAPELLI MITHRA, GADDAM NITHISHA, KONDAPALLY MANASA, SUNDARAGIRI NANDHINI** students belong to Department of Telugu S.R.R. GOVT. ARTS& SCIENCE COLLEGE(A), KARIMNAGAR, under my supervision. It is a bonafide work done by them and has not been submitted elsewhere for the award of any Degree or Diploma. This study project is of the standard expected and I strongly recommend that it may be sent for evolution.

Date: 16.11.2017 Supervisor

Place: KARIMNAGAR

# DECLARATION

We do here by declared that the work presented in this study project entitled *"KALAMETTINA GITA KARMIKUDU NERELLA SRINIVAS GOUD"* is an original one and has been carried out by us in the Department of Telugu, S.R.R. GOVT. ARTS & SCIENCE DEGREE COLLEGE, KARIMNAGAR and has not been submitted either in part or full for the any Degree or Diploma of any university earlier.

Date: 16.11.2017

Place: KARIMNAGAR

BAIRI SAMPATH
PALETI SHRAVAN KUMAR
KOTHAPELLI MITHRA
GADDAM NITHISHA
KONDAPALLY MANASA
SUNDARAGIRI NANDHINI

## ACKNOWLEDGEMENT

We feel it great honour and proud privilege to extend our heartfelt gratitude to Sri. Burra Venkatesham Garu I.A.S Principal Secretary to the Education Department and the Commissioner of Collegiate Education, Telangana, Hyderabad, for providing opportunity for research-oriented skill development programme of **JIGNASA** to degree college students across the state of TELANGANA. Indeed, this programme develops the academic qualities, inquisitiveness, creative talent and the bent of research in the students. Thank you very much sir for giving as an opportunity to undertake study projects under the JIGNASA - Student Study Project.

We feel immensely happy to extend deep sense of gratitude to our Research Supervisor Dr Kotthireddy Malla Reddy Associate Professor and Head Department of Telugu, S.R.R. GOVT. ARTS& SCIENCE COLLEGE(A), KARIMNAGAR Who has guided our research work with meticulous care and scholarly advice. He spread his valuable time, evinced keen interest and personal care and offered constructive suggestions at every stage of our research work, without which this study project would not have seen the light of the day.

We owe a great debt of gratitude of Dr Kalvakunta Ramakrishna beloved principal of our college and the man of reforms and smart, techno, survey administrator for this constant motivation encouragement for under taking this study project and constructive suggestions for completion of this project. We congratulate our beloved principal who strived hard and played vital role in getting Autonomous Status to the College and feel honour to be the students of a great college.

We also thank all the staff of Telugu Department and students in particular who helped directly or indirectly in completion of this study project.

BAIRI SAMPATH
PALETI SHRAVAN KUMAR
KOTHAPELLI MITHRA
GADDAM NITHISHA
KONDAPALLY MANASA
SUNDARAGIRI NANDHINI

# INDEX

## విషయ సూచిక


| | |
|---|---|
| పరిచయం | 1 - 5 |
| ప్రాజెక్ట్ ఆశయాలు మరియు లక్ష్యాలు | 5 – 7 |
| సమస్య వివరణ | 8 - 9 |
| రీసెర్చ్ మెథడాలజీ | 10 - 11 |
| సాహిత్య సమీక్ష | 12 - 14 |
| అధ్యయనం డేటా విశ్లేషణ | 15 - 54 |
| పరిశోధక విద్యార్థుల ప్రశ్నలు - రచయిత సమాధానాలు | 55 - 66 |
| భావిపరిశోధనకు సూచనలు | 67 - 67 |
| ముగింపు | 68 - 70 |
| ఆధార రచనలు | 71 - 72 |
| అనుబంధం | 73 - 77 |

## పరిచయం

*ఇవాళ జగిత్యాల చరిత్రలో గొప్ప సుదినం. నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ "దుర్దుమ్మ" అనే నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ నవలగా పురస్కారం అందుకుంటున్న రోజు. కల్లుగీత వృత్తి చేస్తూ నవలా రచయితగా కథకుడిగా ఎదిగాడు. ఇప్పటికీ కల్లు గీస్తూనే వున్నాడు. కల్లు గీత పని చేస్తూనే ఓపెన్ యూనివర్సిటీ బీఏ, ఎమ్మే చేశాడు. కల్లుగీస్తూనే "బతుకుతాడు" నవల రాసాడు. అది కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మే పాఠ్య పుస్తకమైంది. కొడుకు ఇంజనీర్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా కల్లుగీత పని వదలలేదు. గుడిసెను ఇల్లుగా మార్చాడు. కొడుకుకు, బిడ్డకు పెళ్లి చేశాడు. అయినా కల్లుగీత పని చేస్తూనే వున్నాడు. కలం పట్టి రాస్తూనే వున్నాడు. జగిత్యాలకు రెండు కిలోమీటర్ల దూరంలోని హన్మాజిపేట గ్రామ నివాసి. మా ఇంటికి మూడు కిలోమీటర్లు. తన కులానికి, కులవృత్తి తాను పుట్టి పెరిగిన గ్రామానికి, జగిత్యాలకు ఎనలేని కీర్తి తెచ్చాడు. భార్య లక్ష్మి బీడీలు చేస్తూనే వుంది. ఆమె సహకారంకూడా తోడై జీవితం ఇలా సాగుతూ వస్తున్నది. వీరి కృషి ఎందరికో స్పూర్తి. నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు ఆశీస్సులు. శుభాకాంక్షలు. ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలకు అభినందనలు.* ***- బి. ఎస్. రాములు***

2020 సాహితీ పురస్కార తెలంగాణ రాష్ట్ర సాధనతో క్రమంగా వెలుగులోకి వస్తున్న ఈ మట్టిలోని సాంస్కృతిక, సాహిత్య, కళావైభవానికి ఈ ఎంపిక ఓ మచ్చుతునక. కథకుడు,

నవలాకారుడు అయిన నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఓ సాధారణ కల్లుగీత కార్మికుడు. ఇప్పటికీ పుట్టిన పల్లెటూరులో ఉంటూ తాటి, ఈత చెట్లపై నుంచి కల్లు కుండలు దింపు, వంపి బతుకుతున్న వృత్తిజీవి. జగిత్యాల సమీపంలోని హనుమాజీపేట ఆయన నివాసం. కల్లుగీత కార్మికుల 1970లో పుట్టాడు. ఇంటికి పెద్ద బిడ్డ. తల్లి తండ్రి ఎంత కష్టపడినా వచ్చే ఆదాయం అందరి తిండికి సరిపోయేది కాదు. అలాంటి సమయంలో ప్రభుత్వం బడిలో మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశపెట్టింది. ఆకలి తీరుతుందని బడిలో చేరి 7వ తరగతి వరకు చదువుకున్నాడు. తన ఒక్కడి కడుపును చూసుకుంటే ఫలితం లేదనుకొని, ఇంటి ఆర్థిక పరిస్థితులకు చేదోడు కావాలని 16వ ఏటనే పని కోసం బొంబాయి వెళ్లినాడు. అక్కడ కల్లు దుకాణంలో పనికి కుదిరాడు. కొంత కాలానికే అక్కడి పరిస్థితులు సరిపడక తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు. కులవృత్తే జీవనగమనమని నమ్ముకొని తాటి చెట్లు, ఈత చెట్లు ఎక్కడం, కల్లు గీయడం నేర్చుకొని అందులోనే స్థిరపడ్డాడు. జగిత్యాలలోని డిగ్రీ కాలేజీ గ్రంథాలయ ఆంజనేయులు పరిచయమయ్యాడు శ్రీనివాస్‌కు చదువుపట్ల ఉన్న ఆసక్తిని గమనించి డిగ్రీలో ప్రవేశం కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్ష గురించి చెప్పాడు. 1995లో బిఎలో చేరి పూర్తి చేశాడు. 2002లో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా ఎంఎ తెలుగు పట్టా పొందాడు. 2021లో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీలోనే మానవ హక్కులపై పిజి డిప్లమో చదివాడు. ప్రస్తుతం అదే ఓపెన్ యూనివర్శిటీ లో ఎంఎ సామజిక శాస్త్రం చదువుతున్నాడు.

సాహిత్యంపై ఉన్న ఆసక్తితో పుస్తక పఠనంతో పాటు కథలు రాయడం ఆరంభించాడు. తొలి కథ కులవృత్తి. ఆ కథ 2000 లో విశాల సాహితీ కథా పురస్కారానికి ఎంపికైంది. తొలి రచనకే అప్పటి హైకోర్టు జడ్జి చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. ఆ కథ సుప్రభాతం వారపత్రికలో ప్రచురింపబడింది. విశాల సాహితీ ద్వారా శ్రీనివాస్‌కు ప్రముఖ రచయిత బిఎస్ రాములు పరిచయమయ్యారు. ఆనాటి నుండి నగరానికి దూరంగా కులవృత్తిని చేస్తూ బతికే శ్రీనివాస్‌కు రచనలోనూ, ముద్రణలోనూ బిఎస్ రాములు సలహాలు, సహకారాలు అందుతున్నాయి. నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ మొదటి నవల 'బతుకుతాడు'. తగిన ఆర్థికవనరులు లేక నవల ముద్రణ కోసం ఇబ్బందులు పడవలసి వచ్చింది. చివరకు 2004లో లభించిన తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం పోను మిగితా సొమ్మును బిఎస్ రాములు స్వయంగా పెచ్చించి బతుకుతాడును పుస్తకంగా తెచ్చారు. అలా ప్రోత్సాహకరంగా మొదలైన శ్రీనివాస్ నవల రచన కొనసాగుతూనే ఉంది.

శ్రీనివాస్ కలంలోంచి 2006లో పేదోళ్ల బతుకులు, 2008లో మా బతుకులు, 2011 లో సర్పంచ్, 2015 రచ్చబండ అనే నవలలు వెలువడ్డాయి. 2017లో దుల్దుమ్మ

2022లో కల్తీ బతుకులు కథా సంపుటి వచ్చాయి. 2022లో తన డిప్లమోలో భాగంగా 'గౌడ వృత్తి హక్కులు -అభివృద్ధి' పేరిట ప్రాజెక్టు రిపోర్ట్‌ను అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ మానవ హక్కుల విద్యావిభాగానికి సమర్పించారు. స్వీయ అనుభవాలను జోడించి గౌడవృత్తి

అభివృద్ధి చెందడానికి ఉండవలసిన హక్కుల గురించి అందులో వివరంగా చర్చించారు. కాకతీయ యూనివర్శిటీకి చెందిన విద్యార్థిని శ్రీనివాస్ జీవితం సాహిత్యం అనే అంశాన్ని పరిశోధనకు ఎంచుకున్నారు. ఈ మధ్య కాకతీయ విశ్వవిద్యాలయం బతుకుతాడు నవలను ఎంఎ తెలుగు నాల్గవ సెమిస్టర్ సిలబస్‌లో చేర్చింది. కులవృత్తిపై బతుకుతున్న ఓ సాధారణ వ్యక్తి రాసిన పుస్తకానికి పాఠ్యాంశంలో చోటు లభించడం ఒక అరుదైన విషయమే.

రచయిత ప్రతిభకు దక్కిన అపురూప గౌరవంగా భావించాలి. బతుకుతాడు నవలలో శ్రీనివాస్ తల్లిదండ్రులే ప్రధాన పాత్రలు. కల్లు గీసే తండ్రి, బీడీలు చేసే తల్లి జీవితంలో ఎదుర్కొన్న సంఘటనల కూర్పే దీని కథా వస్తువు. సాహిత్యానికి అరుదైన వస్తువును ఎంచుకొని సహజ సిద్ధంగా, పాత్రోచిత సంభాషణలతో రచయిత దీనిని తీర్చిదిద్దారు. గౌడ కుటుంబాల జీవితాలను ఉన్నదున్నట్లుగా ఆవిష్కరించిన నవల ఇది.

పురస్కారాన్ని ఎంపికైన నవల పేరు దుల్దుమ్మ. దుల్దుమ్మ పొద లాంటి చెట్టు పేరు. దాని ఆకులు శరీరానికి తగిలితే చాలాసేపు విపరీతమైన దురద కలుగుతుంది. తెలంగాణ విమోచనోద్యమం సమయంలో, రైతాంగ పోరాటంలో ఇంకా ఇతర ఉద్యమాలలో సామాన్య ప్రజలకు ప్రకృతి ప్రసాదించిన ఆయుధంగా దుల్దుమ్మ ఉపయోగపడింది. ఆనాటి ఆ ఉద్యమ పరిస్థితులు ఇప్పుడు లేవు.

కానీ కొత్త సమస్యలు పుట్టుక వస్తున్నంత కాలం దుల్దుమ్మతో మనిషికి అవసరం ఉంటూనే ఉంటుంది అనే భావనతో రచయిత దీనిని నవల శీర్షికగా తీసుకున్నారు. రాత్రివేళ దొంగలబారి నుండి చెట్లపైనున్న కల్లు కుండలను కాపాడేందుకు గౌడులు దుల్దుమ్మను ఆయుధంగా ఎన్ని విధాలుగా ఉపయోగిస్తారో ఈ నవలలో చూడవచ్చు. తన అనుభవాలతో పాటు రచయిత నెలల తరబడి పలు ఊర్లు తిరిగి చిన్న, పెద్దలను సంప్రదించి సేకరించిన సమాచారంతో సాహిత్యానికి దూరంగా ఉన్న గౌడు జీవితాలను అరుదైన కథలుగా మలిచారు. ఇప్పటికీ తాను పుట్టి పెరిగిన గుడిసెలోనే కులవృత్తిని కొనసాగిస్తూ సాధారణ జీవితాన్ని గడుపుతున్న నేరెళ్ల శ్రీనివాస గౌడ్ తెలుగులో ఒక అరుదైన రచయిత. ఆయన మరిన్ని రచనలు చేసి, ప్రజాదరణతో పాటు మరిన్ని పురస్కారాలు అందుకోవాలి. ఆయనను సత్కరించడమంటే తెలంగాణ కులవృత్తులను, తెలంగాణ మట్టిని గౌరవించుకోవడమే.

## ప్రాజెక్ట్ ఆశయాలు మరియు లక్ష్యాలు

- తెలంగాణ ప్రాంతంలో గ్రామాలలో నిరుపేదలుగా జీవిస్తూ అవకాశాలు లేక, ఆదరణ లభించక తగినంత గుర్తింపు దక్కని కవుల, రచయితల జీవితం, సాహిత్యం వెలికి తీయడం.
- తెలంగాణలోని వివిధ కులాలకు చెందిన కవులు, కళాకారులు వారి రచనలు, కళారూపాలు వెలుగులోకి తేవడం.
- గ్రామీణ జీవన విధానాన్ని, వారు ఆదరించే కళారూపాలు, వాటి ప్రాధాన్యతను వివరించే రచనలు పరిచయం చేయడం.
- కొన్ని కులాలకు చెందిన జీవన స్థితిగతులు మారుతున్న ఆధునిక సాంకేతికతో ఏ విధంగా చెల్లాచెదరౌతున్నాయో  వివరించే రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పే విధంగా పరిశోధనలు ప్రోత్సహించడం.
- తెలంగాణ గ్రామీన రచయితలు, వారి రచనల ద్వారా యువత గ్రామీణ సాహిత్యం, కళారూపాల వైశిష్ట్యాన్ని తెలుసుకునేలా చేయడం,
- సమాజానికి తెలియని మరుగునపడిపోతున్న కవులు, రచయితలు, వారి రచనలు, కళారూపాలను ప్రజలు గుర్తించేలా చేయడం

- ప్రపంచీకరణ కారణంగా కులవృత్తులు క్షీణించడం, గ్రామీన కళారూపాలకు ఆదరణ తగ్గడంతో కళాకారుల జీవన వనరులు ఏ విధంగా దెబ్బతింటున్నాయో వివరించడం.
- సామాజిక వైవిధ్యం, దాని ఆవశ్యకత తెలియజేసే రచనల ద్వారా పౌరులకు సమాజం పట్ల గౌరవ భావం పెంపొందించడం.
- కళాకారుల నైపుణ్యాలను అందరూ గుర్తించి గౌరవించేలా చేయడం.
- కులాల మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అంతర్గత సంబంధాల ఆవశ్యకత, దైవారాధన పద్ధతులను తెలియజేయడం.
- పైన వివరించిన అనేక సమస్యలను, అంశాలను తన రచనల్లో ప్రతిబింబింపజేస్తున్న రచయిత నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ రచనలను సమజానికి పరిచయం చేయడం ద్వారా ఆయన సాహిత్యం ఉద్దేశ్యాలను నెరవేర్చడం. ఆయన లాంటి రచయితలకు సమాజంలో, సాహిత్యంలో తగిన గుర్తింపు వచ్చేలా చేయడం.

## సమస్య వివరణ

రచయిత ఎన్నెం సత్యం అన్నట్టు ఇప్పటిదాకా రచయితలు తాము మధ్య తరగతిగా ఎదిగిన తర్వాత తమ గతం గురించి రాసినవాళ్లే ఎక్కువ. వారే కార్మిక వర్గ రచయితలుగా, విప్లవ రచయితలుగా, దళిత రచయితలుగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ రచయితలుగా ప్రాచుర్యం పొందారు. నేడు పీడిత వర్గ రచయితలు కులవృత్తిలో వున్న రచయితలు తమ స్థానం ఏమిటని ప్రశ్నించే దశకు చేరుకున్నారు. నేటి రచయితల సంఘాలు నిజమైన శ్రామికులనుండి, కూలీలనుండి, కులవృత్తుల నుండి ఏర్పడిన రచయిత సంఘాలు కావని అతని ఆవేదన. తింటానికి సరిగ్గా తిండి దొర్కని రోజుల్లల్ల ఖాళీ బువ్వ కొరకే బడికి పొయ్యి కిందా మీదా వడి ఏడోది దాకా సదివి, ఇగ ఎనిమిదోదిల బళ్ళె బువ్వ పెట్టరని సదువు బంజేసిన ఎత ఆయినది. తాళ్ళెక్కుడు నేర్సుకొని కల్లు గీసుకుంట కుటింబాన్ని సాదుకున్న గతం ఆయినెది.

రెక్కాడితే కాని డొక్కాడని పేదరికం. బడికెళ్ళి చదువుకొనే స్థోమత లేదు. బతకటం కోసం చిన్నతనంలోనే కులవృత్తి అయిన తాళ్ళెక్కుడు నేర్చుకున్నడు. కల్లు గీసుకుంటూ కుటింబానికి ఆసరగా నిలిచాడు. చదివింది 7వ తరగతి మాత్రమే అది గోరంత సాధించింది కొండంత. మోకుతాడుతో జీవనం సాగిస్తూ జీవిత అనుభవాలనే అక్షరాలతో బతుకుతాళ్ళు అల్లుతున్నాడు. శ్రీనివాస్ నిత్య పరిశీలనాశాలి. తనచుట్టూ ఉన్న పరిస్థితులను తనదైన కోణంలో  సమస్యను కథగా మలిచె ప్రయత్నం చేస్తున్నాడు. ఇతని రచన పూర్తిగా గ్రామీణ

భాషలోనే సాగుతున్నది. ప్రస్తుత కాలంలో సంపూర్తిగా గ్రామీణ భాషలో రాయడం అనేది అరుదుగా కనిపిస్తున్నది.

అనేక సమస్యలను, అంశాలను తన రచనల్లో ప్రతిబింబింపజేస్తున్న రచయిత నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ రచనలను సమజానికి పరిచయం చేయడం ద్వారా ఆయన సాహిత్యం ఉద్దేశ్యాలను నెరవేర్చడం. ఆయన లాంటి రచయితలకు సమాజంలో, సాహిత్యంలో తగిన గుర్తింపు వచ్చేలా చేయడం ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## రీసెర్చ్ మెథడాలజీ

విషయ సేకరణ, ప్రశ్నావళి, విశ్లేషణాత్మక పరిశోధన, **అనువర్తిత పరిశోధన,** వివరణాత్మక పరిశోధన, అన్వేషణ పరిశోధన, నిశ్చయాత్మక పరిశోధన మొదలైన పద్ధతుల ద్వారా ఈ పరిశోధన నిర్వహించడం జరిగింది.

### విశ్లేషణాత్మక పరిశోధన

విశ్లేషణాత్మక పరిశోధన మరింత సమర్థనీయమైన పరికల్పనలను రూపొందించడానికి ఉపయోగ పడుతుంది. రచయిత నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ రచనలు విశ్లేషించడం ద్వారా సామాజిక సమస్యలకు ఆయన రచనలకు ఉన్నా సంబంధం, ఆయన రచనలపై సామాజిక సమస్యల ప్రభవం తెలుసుకోవడం జరిగింది. ఆయన రచనలతో పరిచయం ఉన్న చుట్టుపక్కల ప్రజల అభిప్రాయాలు సేకరించాము. అంతేకాకుండా, ఈ పరిశోధనా పద్ధతి వలన రచయిత ఆలోచనా విధానం, సమాజంపట్ల ఆయనకు గల అభిప్రాయం అర్థం చేసుకోవడం జరిగింది.

### అనువర్తిత పరిశోధన

ఈ పరిశోధనా పద్ధతి ద్వారా ఆయన రచనలు పాఠ్యపుస్తకాలుగా ఎన్నిక కావడానికి గల కారాణాలు తెలుసుకోవడం జరిగింది.

### వివరణాత్మక పరిశోధన

ఈ పరిశోధనా  పద్ధతి ద్వారా రచయిత నవలలు, కథలకు ఎంచుకున్న ఇతివృత్తముల ప్రాధాన్యతలు తెలుసుకోవడం జరిగింది.

ఇంకా

**అన్వేషణ పరిశోధన**

**నిశ్చయాత్మక పరిశోధన**

ఇంటర్వ్యూ (ప్రశ్నావళి) మొదలైన పద్ధతుల ద్వారా ఈ పరిశోధన నిర్వహించడం జరిగింది.

## సాహిత్య సమీక్ష

కలమెత్తిన గీత కార్మికుడు సేరెల్ల శ్రీనివాస్ గౌడ్ సేరెల్ల శ్రీనివాస్ గౌడ్ యొక్క రచనలను నవలలు గాను కథలుగాను సమీక్షించినపుడే వారియొక్క ఆవేదనను, గౌడ కులవృత్తుల యొక్క సమస్యలను అవగాహన చేసుకునే అవకాశం ఉంటుంది.

**నవలలు**

1. బతుకుతాడు (2004)
2. దుల్దుమ్మ (2017)
3. కల్తీ బతుకులు (2022)

**కథలు**

1. కులవృత్తి
2. పేదోళ్ల బతుకులు (2006)
3. మా బతుకులు (2008)
4. రచ్చబండ (2011)
5. సర్పంచ్ (2015)
6. మార్పు

**"తాటి చెట్టు బిడ్డల్లా బతికే తమ బతుకుల్లోని విషాదాన్ని గూర్చి చెబుతూ మొగోల్లు తాడి చెట్లెక్కి ఇంటికొచ్చే వరకు ఆడోళ్ళ కాళ్లకు మట్టెలు, చేతులకు గాజులు ముఖానికి బొట్టు పెట్టుకోవద్దంటారు పెద్దలు, తాళ్లెక్కెటోల్లంత రోజు సావటం పుట్టడం..."** అంటూ గీత కార్మికుల గురించిన కష్టాలతో మొదలౌతుంది ఈయన సాహిత్యం. నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ కులవృత్తి చేస్తూ మోకుతాడునే 'బతుకుతాడు'గా చేసుకొని వారి బడుగు జీవితాన్ని నవలగా రాసి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. సాహిత్యంపై ఉన్న మక్కువతో కథలు రాయడం ఆరంభించాడు. ఈయన రాసిన తొలి కథ కులవృత్తి. ఆ కథ 2000 సం. లో విశాల సాహితీ కథా పురస్కారానికి ఎంపికైంది. శ్రీనివాస్ తన తొలి రచనకే అప్పటి హైకోర్టు జడ్జి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం విశేషం. ఆ కథ సుప్రభాతం వారపత్రికలో ప్రచురింపబడింది.

నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ మొదటి నవల 'బతుకుతాడు' 2004 లో వెలువడింది. సామాన్య కల్లుగీత కార్మికుడైన శ్రీనివాస్ గౌడ్ “బతుకుతాడు” నవల కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ స్థాయిలో ఎం.ఏ. తెలుగు విద్యార్థులకు 2020-21 సంవత్సరమునకు పాఠ్యాంశంగా ఎంపిక చేయబడింది. ఏడవ తరగతి వరకు పాఠశాలలో చదివి తర్వాత పీజీ వరకు దూరవిద్య ద్వారా చదివిన తనలాంటి సామాన్యుడికి ఇది ఎంతో గొప్ప విషయం. ఇతర పేద రచయితలకు ఇదొక స్ఫూర్తి. నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ దుల్దుమ్మ నవల 2020 లో పొట్టి శ్రీరాములు తెలుగు

విశ్వవిద్యాలయం ఉత్తమ నవల పురస్కారానికి ఎంపికైంది. మట్టివాసనలు పెదజళ్ళే సాంస్కృతిక, సాహిత్య కళావైభవానికి ఈ ఎంపిక ఒక గుర్తింపు.

తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం, బిఎస్ రాములు సహకారంతో 2004 లో బతుకుతాడు పుస్తకం ముద్రించాడు. అలా మొదలైన శ్రీనివాస్ రచనా పరంపర నేటికి కొనసాగుతూనే ఉంది. 2006 లో పేదోళ్ల బతుకులు, 2008 లో మాబతుకులు, 2011 లో సర్పంచ్, 2015 రచ్చబండ అనే నవలలు వెలువడ్డాయి. తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో 2017 లో దుల్దుమ్మ నవల, 2022 లో కల్తీబతుకులు కథా సంపుటి వచ్చాయి. 2022లో తన డిప్లమోలో భాగంగా 'గౌడ వృత్తి హక్కులు -అభివృద్ధి' అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ మానవ హక్కుల విద్యావిభాగానికి పేరిట ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించాడు. స్వీయ అనుభవాలను జోడించి గౌడవృత్తి అభివృద్ధి కావల్సిన హక్కుల గురించి అందులో వివరంగా చర్చించారు. ఈ విధంగా సామాజిక జాఢ్యాలనే సాహిత్యాంశాలుగా మలిచి సామాజిక అభ్యున్నతికోసం పాటుపడుతున్న నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు అండంలో ఎలాంటి సందేహం లేదు.


# అధ్యయనం డేటా విశ్లేషణ

## 1. బతుకుతాడు

నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. అతడు కులవృత్తి చేస్తు మోకుతాడునే 'బతుకుతాడు'గా చేసుకొని ఆ బడుగు జీవితాన్ని నవలగా రాసిన రచయిత. ఇది శ్రీనివాస్ యొక్క మొదటి నవల (2004). దీనిలో ప్రధానంగా కళ్ళు గీసే తండ్రి, బీడీలు చేసే తల్లి, జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలు దీని కథా వస్తువు. నిజ జీవిత అనుభవాలను కథా వస్తువుగా ఎంచుకొని సహజ సిద్ధంగా, పాత్రోచిత సంభాషణలతో రచయిత దీన్ని తీర్చిదిద్దాడు. గౌడ కుటుంబాల జీవితాలను ఉన్నదున్నట్లుగా ఆవిష్కరించిన నవల ఇది.

ఈ నవల ప్రధానంగా మూడు కుటుంబాల మధ్య నడుస్తుంది. ఆ మూడు కుటుంబాలు తాటిచెట్టును నమ్ముకొని బతికినవే. ఒకటి రచయిత పెదనాన్న కుటుంబం, రెండవది తన కుటుంబం, మూడవది తన చిన్నాన్న కుటుంబం. ప్రపంచీకరణ నేపథ్యంలో పతనమవుతున్న కులవృత్తుల గురించిన రాసిన నవల ఇది. దీనిలో నమ్ముకున్న కులవృత్తులు క్షీణిస్తున్న క్రమంలో ఎదురయ్యే కష్టాలను చూపిస్తుంది.

తెలుగు సాహిత్యంలో ఇది ఒక కొత్త ఒరవడిగా చెప్పవచ్చు. అన్ని కులవృత్తులవాళ్లకి యిలాంటి నవలలు రాయడం నేడు అవసరం, వారికి ఈయనే ఆదర్శం.'బతుకుతాడు' నవల


బతుకుతాడు
నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్

భారతీయ సాహిత్యంలో ఈ శతాబ్ది ప్రారంభంలో వస్తున్న ఉత్తమ నవలల్లో ఒకటిగా భావించవచ్చు.

ఇలా తెలుగు సాహిత్యంలో నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ ఒక కొత్త సాహిత్య చరిత్ర సృష్టించాడనే చెప్పవచ్చు. తెలుగు సాహిత్యంలో స్వీయ చైతన్యంతో, స్వీయ చరిత్రనే సాహిత్యంగా ముందుకు తెస్తున్న ఈ నవల బీసీ సాహిత్య ఉద్యమంలో మైలురాయి అని చెప్పవచ్చు. ఇది ఒక కొత్త సాహిత్య చరిత్ర. కాకతీయ ఎం.ఏ. తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశంగా నిర్ణయించ బడ్డది "బతుకుతాడు" నవల. తాటి చెట్టును తెలంగాణాలో ఏకవచనంలో "తాడు" అని బహువచనంలో "తాల్లు" అని అంటారు. తాటి చెట్టు ఎక్కుతున్నపుడు ఉపయోగించే మోకును కొందరు తాడులాంటిది అని వ్యవహరిస్తారు. మోకు బలంగా ఉంటే గీత కార్మికుని ఆయుస్సు బలంగా ఉంటుంది. తాడుకల్లు బాగా పారితే అతని బతుకు సుఖంగా ఉంటుంది.

ఈ నవల ప్రధానంగా మూడు కుటుంబాల మధ్య నడుస్తుంది. ఈ మూడు కుటుంబాలుతాటిచెట్టును నమ్ముకొని బతికినవే. ఒకటి రచయిత పెదనాన్న కుటుంబం, రెండవది తనకుటుంబం, మూడవది తన చిన్నాన్న కుటుంబం. అంటే ఈ నవలలో రచయిత కూడా ఒక పాత్రే ఇందులో ప్రపంచీకరణ, వినియోగదారుల నేపధ్యంలో పతనం అవుతున్న కులవృత్తులూ, వాటినే ఇంతవరకూ నమ్ముకుని జీవనం సాగిస్తున్న వాళ్ళ, ప్రత్యామ్నాయం లేక ఎటూకాని బతుకుతున్న లక్షలాది, కుటుంబాల గోడు ఇది. ఇది ఒక కొత్త సాహిత్య చరిత్ర.

స్వీయ చైతన్యంతో స్వీయ చరిత్రనే సాహిత్యంగా ముందుకు తెస్తున్న ఈ నవల, ఒక ప్రేమచంద్, ఒక గోర్కి, ఒక దాశరధిలాగా జీవితాన్ని కధల్లో, నవలల్లో చిత్రించే గొప్ప రచయితగా ఎదగగలడనే ఆశను కల్పిస్తుంది.


గీతకార్మికులకు బతుకుతాడు అంటె మోకుతాడు. వారు దాంతోనే తాటిచెట్టు ఎక్కుతారు. అందుకే ఆ పేరే ఈ నవలకు ప్రాణము. పుస్తకం పేరు "బతుకుతాడు" అని ముద్రించారు."బతుకుతాడు" అన్నా, "బతుకు తడు" అన్నా కొంత మందికి ఒకటే అర్థం. అయినా పుస్తకం పేరు "బతుకు తాడు" అని విరిచి రాస్తే ఇంకా బాగుండునేమో అనిపించింది. ఇక్కడ  బతుకుతాడు అంటె గౌండ్ల మోకు. దానితోనే తాటిచెట్టు ఎక్కుతారు. అదే వారి జీవనాధారం అదే అందుకే ఈ పేరే  నవలకు ప్రాణము. రచయితకు చాలా ఓపిక ఉన్నదని అనుకోవచ్చు. చదువుకోవాలనే కోరికతో ఉన్న తాను చదువు అయిపోయాక రచనా చేయాలని అనుకోలేదు. రాయడానికి డిగ్రీలు అవసరంలేదని భావించి, తమబతుకును అందరికీ తెలిసేట్టుగా అక్షరీకరించాడు. నవల చదువుతుంటే వారి యొక్క బతుకుబాధలు, వేదనలతో మనసు కలుక్కుమంటుంది.  సాధారణంగా గౌండ్ల వాళ్ళంటే ఆర్థికంగా స్థితిమంతులుగా భావిస్తారు, కానీ అన్నీ కుటుంబాలు స్థితిమంతులుగారని ఈ నవలద్వారా తెలుస్తుంది. అందుకే . శ్రీనివాసు రాసింది ఇందుకేనేమో అనిపిస్తుంది. ప్రపంచీకరణ, వినియోగదారుల నేపధ్యంలో తమ వృత్తులను కాపాడుకుంటూ, వారి బతుకు లు బాగుకొరకు మార్గాలు వెతుక్కోవాలని

చెప్పడం జరినది. రచయిత తమ కుటుంబాల్లోని కనిపించని సమస్యలు గురించి ఇంకా రాయవలసిన అవసరం ఎంతైనా ఉంది అనిచెప్పవచ్చు.

## 2. దుల్దుమ్మ

దుల్దుమ్మ ఒక పొదలాంటి చెట్టు. దాని ఆకులు కాయలు శరీరానికి తగిలితే చాలు చాలాసేపు విపరీతమైన దురద వస్తుంది. తెలంగాణ విమోచనోద్యమ సమయంలో, రైతాంగ పోరాటంలో ఇంకా ఇతర ఉద్యమాలలో సామాన్య ప్రజలకు ప్రకృతి ప్రసాదించిన ఆయుధంగా దుల్దుమ్మ ఉపయోగపడింది. సమాజంలో కొత్త సమస్యలు పుట్టుక వస్తున్నంత కాలం దుల్దుమ్మతో మనిషికి అవసరం ఉంటుందని ఈ నవల తెలియజేస్తుంది. రాత్రివేళ దొంగలబారి నుండి చెట్లపైనున్న కల్లు కుండలను కాపాడేందుకు గౌడులు దుల్దుమ్మను ఆయుధంగా ఉపయోగించిన తీరు ఇందులో వర్ణించాడు. దీనిలో స్వీయ రక్షణ కోసం కూడ దుల్దుమ్మను వాడిన సందర్భాలు కనిపిస్తాయి. రచయిత తన అనుభవాలకు లోకంలో జరుగుతున్న సంఘటనలు చేర్చి సాహిత్యానికి దూరంగా ఉన్న గౌడు జీవితాలను కథలుగా మలిచాడు. దుల్దుమ్మ కనబడని అనేక కుట్రలకు లోనైన గౌడ జీవితాలను పలు కోణాల్లో విశ్లేషిస్తుంది. తన జాతి వెతలు, జీవిత ఒడిదొడుకులను చాలా వివరంగా లోతుగా చర్చించాడు.

ఈ నవల స్థూలంగా గౌడుల పెద్దాయన నరసయ్య గౌడ్ కుటుంబం, మిగిలిన కులాల గ్రామస్తుల సంబంధాల చుట్టూ నడుస్తుంది. ఊరి పెద్దలతో ఆబ్కారి శాఖతో తమ వృత్తిలో చితికి


ధుల్ధుమ్మ
నవల
నేరెల్ల శ్రీనివాస్‌గౌడ్

పోతున్న కుటుంబాలకు నమూనాగా నరసయ్య గౌడ్, అతని కొడుకు, మనుమడు ఆ ఇంట్లోనే ఆడవాళ్లు నిలుస్తారు. మూడో తరానికి చెందిన మనిషి కులవృత్తికి దూరమై పట్నవాసానికి మారడంతో కథ ముగుస్తుంది. గౌడులు వాడే పరికరాలు తాటి ఈత చెట్లలో రకాలు, కల్లులో రకాలు వాటి రుచులు కళ్ళు పారే ఋతువులు అందుకు సిద్ధంచేసే తీరు చదువుతుంటే ఈ నవల ఒక శాస్త్రంలా అనిపిస్తుంది. తాటి, ఈత చెట్లకు చెల్లించే పన్నులు వాటిద్వారా జరిగే దోపిడిని తెలుపుతుంది. ఊరి దొరకు పెట్టి కింద ఏడాదికి ఒకరు రెండు చెట్లు ఇచ్చి వాటి కళ్ళుని గీసి దొర ఇంట్లో పెట్టాలి. ఇంకా ఈ నవలలో గౌడుల దేవతల పూజలు, పండుగల గురించి వివరించాడు. కాటమయ్య గౌండ్లోల్ల దేవుడు. ముంజ కాయలు కోసే ముందు ప్రతి సంవత్సరం ఆయన్ను పూజిస్తారు. రేణుక ఎల్లమ్మ వీరి ఆరాధ్య దైవం. మూడేళ్లకోసారి ఎల్లమ్మ పట్నాలు వేస్తారు. బైండ్ల పూజారులు, మేకల జడతలు, గావు, డప్పులు, గజ్జల మోత, నృత్యాలు, వంటకాలు, భోజనాలు కలిసి ఊరంతా జాతరగా సాగుతుంది. దుల్దుమ్మ పేరుకు తగ్గట్లు నొగసైన మాండలిక భాషతో పరిపుష్టమైంది.

నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన రెండవ నవల ఇది. ఇదికూడా గౌడ కులస్తుల వృత్తుల సమస్యలే ఇందులో కనిపిస్తాయి. నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ ' దుల్దుమ్మ"అనే నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ నవలగా పురస్కారం అందుకున్నాడు. శ్రీనివాస్ గౌడ్ కల్లుగీత వృత్తి చేస్తూనే నవలా రచయితగా, కథకుడిగా ఎదిగాడు. ఆయన

ఇప్పటికీ కల్లు గీస్తూనే వున్నాడు. ఆ పని చేస్తూనే ఓపెన్ యూనివర్సిటీ బీఏ, ఎంఏ చేశాడు. కల్లుగీస్తూనే ' బతుకుతాడు' నవల రాసాడు. అదీ కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ పాఠ్య పుస్తకమైంది. ఆయన కొడుకు ఇంజనీర్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా సరే ఆయన తన వృత్తిని వదలలేదు. తన భార్య బీడీలు చేస్తూనే వుంది. గుడిసెను ఇల్లుగా మార్చాడు. కొడుకుకి, బిడ్డకు పెళ్లి చేసి తన బాధ్యత తీర్చుకున్నా ఇప్పటికీ కల్లుగీత పని చేస్తూనే వున్నాడు, కలం పట్టి రాస్తూనే వున్నాడు.

## గౌడ జీవన పురాణం 'దుల్దుమ్మ'

గౌడుల జీవితాలపై ఆధునికత, ప్రపంచీకరణ ఎలా పంజా విసిరిందో తెలిపే అరుదైన కథల, నవలల రచయిత నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్. కనబడని కుట్రల పాలైన గౌడ జీవితాలను పలు కోణాల్లో విశ్లేషించిన రచన ఆయన 'దుల్దుమ్మ' నవల. తన జాతి వెతలనుతెలిపేందుకు కలం పట్టిన నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ స్వయంగా గీత వృత్తికారుడు. రోజు తాటి, ఈత చెట్లెక్కి మండువాలో కల్లు అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్న శ్రమజీవి. జగిత్యాల సమీపంలోని హనుమాజీపేట ఆయన నివాసం. శ్రామిక కులాల్లోంచి వచ్చిన రచయితలు/రచయిత్రు లలో ఎక్కువ శాతం చదువుకొని ఉద్యోగాల్లో స్థిరపడ్డవారే. కులవృత్తి నేపథ్యంలో తమ వారి జీవితాల గురించి వారు రాసినవి కూడా తక్కువే. ఒక వృత్తిలోని కష్టసుఖాలను, లాభనష్టా లను ఆ జీవితాలను అనుభవించినవారే సరిగ్గా రాయగలరు. రైతు గోస గురించి రైతు బిడ్డ రాసినట్లు ఇతరులకు

సాధ్యపడదు. 'దుల్దుమ్మ' నవల రాసి శ్రీనివాస గౌడ్ తన కులవృత్తి లోని ఒడుదొడుకులను చాలా వివరంగా, లోతుగా చర్చలోకి తెచ్చారు. అందువల్ల ఈ నవల ఒక విశేష రచనగాగుర్తించ బడింది.

'దుల్దుమ్మ' అనేది పొదలాంటి ఒక చెట్టు పేరు. దాని ఆకులు, కాయలు శరీరానికి తగిలితే చాలాసేపు విపరీతమైన దురద కలుగుతుంది. రాత్రివేళ దొంగలబారి నుండి చెట్లపైనున్న కల్లు కుండలను కాపాడేందుకు గౌడులు దుల్దుమ్మను ఆయుధంగా ఉపయోగిస్తారు. అందుకే ప్రతీకాత్మకంగా రచయిత ఈ నవలకు ఆ పేరు ఎంచుకున్నారు. నవలలో కూడా స్వీయరక్షణ కోసం దుల్దుమ్మను వాడిన సందర్భాలున్నాయి. ఈ నవల స్థూలంగా గౌడుల పెద్ద అయిన నర్సయ్య గౌడ్, ఆయన కుటుంబం, మిగితా కులాల గ్రామస్థుల సంబంధాల చుట్టూ నడుస్తుంది. కల్లు గీతపై బతికే గౌడుల వృత్తిపర సమస్యలు ప్రధానంగా చర్చలోకి వస్తాయి. ఊరి పెద్దలతో, ఆబ్కారీ శాఖతో తమ వృత్తిలో ఎదురయ్యే దినదినగండంలాంటి వెతలను కులపెద్దగా నర్సయ్య గౌడ్ ముందుండి ఎదుర్కొనే సందర్భాలు ఇందులో ప్రధాన ఘట్టాలు. కుల వృత్తిలో చితికి పోతున్న కుటుంబాలకు నమూనాగా నర్సయ్య గౌడ్, ఆయన కొడుకు, మనమడు, ఆ ఇంట్లో ఆడవాళ్లు నిలుస్తారు. మూడో తరానికి చెందిన మనిషి కుల వృత్తికి దూరమై పట్నవాసానికి మారడంతో కథ ముగుస్తుంది. గౌడ వృత్తి, జీవనంలోని ప్రతి సూక్ష్మ అంశం ఈ నవలలో కనబడుతుంది. గౌడులు వాడే పరికరాలు, తాటి, ఈత చెట్లలో రకాలు, వాటి పేర్లు, కల్లులో

రకాలు, వాటి రుచులు, గుణాలు చాలా వివరంగా పేర్కొనబడ్డాయి. కల్లు పారే రుతువులు, అందుకు చెట్లను సిద్ధం చేసే తీరు ఒక శాస్త్రంలా అనిపిస్తుంది. తాటి చెట్లలో ఆడ, మగ రెండు రకాలుంటాయి. మగ తాటిచెట్టు గొలకు పూత పూస్తుంది. ఆ పూత గాలికి ఆడచెట్టుపై పడుతుంది. ఆడ తాటి చెట్టుకు ముంజకాయలు కాస్తాయి. తాటి, ఈత చెట్లకు మూడు రకాల పన్ను కట్టాలి. చెట్టు పన్ను ప్రభుత్వానికి. జుట్టు పన్ను కల్లు అమ్ముకొనే స్థలానికి. చెట్టు గల భూమియజమా నికి ఇచ్చేది మూడవ పన్ను. ఊరి దొరకు వెట్టి కింద ఏడాదికి ఒకరు రెండు చెట్లు ఇచ్చి వాటి కల్లును గీసి దొర ఇంట్లో పెట్టాలి. ఇలా పూసగుచ్చినట్లు గౌడుల బతుకుదెరువును ఈ నవలలో చూడవచ్చు.

గౌడుల దేవతలు, పూజలు, పండుగల గురించి రచయిత దృశ్యమానంగా వివరించారు.కాటమయ్య గౌండ్లోల్ల దేవుడు. ముంజకాయలు కోసే ముందు ప్రతి సంవత్సరం ఆయన్ని పూజిస్తారు. రేణుకా ఎల్లమ్మ వీరి ఆరాధ్య దైవం.మూడేండ్లకోసారి ఎల్లమ్మ పట్నాలు చేస్తారు. దీన్ని చాలా ఘనంగా నిర్వహిస్తారు. పట్నాల వేడుక అంటే విగ్రహాల శుద్ధి, అలంకరణ, బైండ్ల పూజారులు, మేకల జడుతులు, గావు, డప్పులు, గజ్జెలు, గరుడ స్తంభం మోత, నృత్యాలు, వంటకాలు, భోజనాలు కలగలిసి ఊరంతా జాతరగా సాగుతుంది. గౌడుల ఆశ్రితులైన గౌడ శెట్టిలు(ఉపకులం) మూడేళ్లకోసారి వచ్చి గౌడ పురాణం గానం చేసి ఇచ్చింది తీసుకోని వెళుతుంటారు.

## గౌడుల ఆర్థిక స్థితి

గౌడుల ఆర్థిక స్థితి దిగజారినందున వారిని సంభావించుకోలేక వదులుకొనే కాలం వస్తుంది. దుల్దుమ్మ పేరుకు తగ్గట్లు సొగసైన మాండలిక భాషతో పరిపుష్టమైంది. రచయిత శ్రీనివాస్ గౌడ్ ఎంతో ఇష్టంగా స్థానిక వాడుక భాషను పుస్తకం నిండా వాడి ఎన్నో పదాలకు పట్టం కట్టారు. అందుకే తెలుగు విశ్వవిద్యాలయం 'దుల్దుమ్మ' ఉత్తమ నవలగా రచయితను సత్కరించింది. తన భార్య సత్తెమ్మ బీడీలు చేస్తూ వచ్చిన పైసలతో చిట్టీలు కట్టి నవల ముద్రణకు డబ్బులు సర్దింది అని శ్రీనివాస్ అంటుంటే ఈ నవల రాక వెనుక ఉన్న శ్రమ వెలకట్టలేనిదనిపిస్తుంది. దాని ఆకులు కాయలు శరీరానికి తగిలితే చాలాసేపు విపరీతమైన దురద వస్తుంది దుల్దుమ్మకు మనిషికి అవినాభావ సంబంధం ఉంది. దుల్దుమ్మ దీని శాస్త్రీయ నామం ముకునా ప్రూరిన్స్ లేదా ముకునా ప్రూరిత అని కూడా పిలుస్తారు. దుల్దుమ్మను దురదగొండి దూలగొండి అని కూడా పిలుస్తారు. మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ఔషధకారిగా ఉపయోగపడుతుంది.  లేగ దూడకు నట్టలు బలిసిస్తే  ఉడుకు గంజిలో నానేసి గంజి చల్లారినంక దుల్దుమ్మ కాయలు తీసేసి దూడకు గంజి తాగిపిస్తే నట్టలన్నీ బయటపడతాయని, పశువుల రోగాలకు మందుగా కూడా ఉపయోగపడుతుంది. పశువులకే కాదు మనుషులకు కూడా ఎన్నో రోగాల మందులకు దుల్దుమ్మ పనిచేస్తుంది. ఇందులో కనబడని కుట్రల పాలైన గౌడ జీవితాలను పలుకోణాల్లో విశ్లేషించారు. తన జాతి వెతలను తెలపడానికి కలం పట్టిన నేరెళ్ల

శ్రీనివాస్ గౌడ్ స్వయంగా గీత కార్మికుడిగా ఉండి కుల వృత్తి లోని ఒడిదొడుకులను చాలా వివరంగా లోతుగా చర్చించారు.

దీనిలో ప్రధానంగా కళ్ళు గీసే తండ్రి, బీడీలు చేసే తల్లిజీవితంలో ఎదుర్కొన్న సంఘటనల కూర్పే దీని కథా వస్తువు. దుల్దుమ్మ నవల మొత్తం 18 ఘట్టాలుగా రాయబడ్డది. ఇది పేరుకు తగ్గట్టు మాండలిక భాషలో సాగుతుంది. భార్య సత్తెమ్మ బీడీల పైసలతో చిట్టీలు కట్టిన డబ్బులతో పుస్తకాన్ని ముద్రించారు. ఈ నవల స్థూలంగా గౌడుల పెద్దాయన నరసయ్య గౌడ్ కుటుంబం మిగిలిన కులాల గ్రామస్తుల సంబంధాల చుట్టూ నడుస్తుంది. ఊరి పెద్దలతో ఆప్కారి శాఖలో తమ వృత్తిలో ఎదురయ్యే దినదిన గండం లాంటి వెతలను కుల పెద్దగా నరసయ్య గౌడ్ ఎదుర్కొంటూ. కులవృత్తిలో చితికిపోయిన కుటుంబాలకు నమూనాగా నరసయ్య గౌడ్ అతని కొడుకు మనుమడు ఆఇంట్లోని ఆడవాళ్లు నిలుస్తారు. మూడో తరానికి చెందిన మనిషి కులవృత్తికి దూరమై పట్నం వాసానికి మారడంతో కథ ముగుస్తుంది.

నవల ప్రారంభంలో గరీబోళ్లను అన్యాయంగా ఏడిపించే వానికి దుల్దుమ్మ అంటి పెట్టాలి అని పలికిన నరసయ్య గౌడ్ మాటల్లోనేతెలుస్తుంది. పెరండ్ల చుట్టూ దడినాటి దడికి చిక్కుడు చెట్లు, దుల్లుమ్మ చెట్లు కలిపి పెట్టుకుంటుండే భయానికి పెరట్లోకి దొంగలే రాకపోతుండే తోమసయ్య పాత్ర ద్వారా పలికిస్తాడు రచయిత. గౌతమ్ రావు కొడుకు ఆనందరావు ఆయనను అందరూ దొర అనాలి అన్ని విద్యల్లోనూ ఆటల్లోనూ ఆనందరావును మించి పోకుండా ఉండాలని

దొర సేవకుడు ముత్యం అందరినీహెచ్చరించేవాడు. నరసయ్య గౌడ్ కొడుకు శేఖర్ గౌడ్ జ్ఞానం ఒక్కరి సొత్తు కాదని ఎదిరించినందుకు ముత్యం శేఖర్ గౌడ్ పెనుగులాడుకుంటా తప్పించుకునే ప్రయత్నంలో నాలుగు దిక్కులుచూసి దడికి ఉన్న దుల్దుమ్మ ను ముత్యంకు, ఆనందరావుకు అంటించడంతో శేఖర్ గౌడ్ ను వదిలేసి ఇద్దరు గోక్కుంటూ ఉండగా శేఖర్ గౌడ్ తప్పించుకొని పారిపోతాడుడు. దసరా పండుగ పూట ఓట్ల కోసం ముత్యం ఊర్లో వాళ్ళందరికీ విస్కీ, బీర్లు, లిక్కర్, గుడుంబా అలవాటు చేసి మాంసం కూర ఉచితంగా పంచి గౌండ్లోళ్ళ భవిష్య కాలాన్ని ముండ్లబాట చేసిండు. గౌండ్లోల్లు ఈత చెట్లకు దుల్దుమ్మ చెట్లు మొలపెడుదురే అని నరసయ్య గౌడ్ ద్వారా తెలుస్తుంది.  రాము గౌడ్ ఈత చెట్లకు కట్టిన బుంగలను దొంగలు ఎత్తుకు పోతున్నారు. కొత్తబుంగలు కొనుకొచ్చి కడుతున్నాడు ఇలా సంపాదించిన డబ్బంతా వీటికి సరిపోతుంది. నరసయ్య గౌడ్ ఇచ్చిన ఉపాయంతో కళ్ళు బుంగలకు దుల్దుమ్మ రాసిండు రాత్రికి వచ్చిన దొంగలు విడువంగా దొంగలకు గోకుడు లేచి మరుసటి రోజు నుంచి రావడం మానేసింధ్రు. కానీ దొంగలను దొరక పట్టడానికి గోకుడు పెడతాది చెంపలమీద మెడల మీద అయినా గోకితే ఎర్రబడతది.

ఊకే గోకితే మొఖం ఆకారమే మారిపోతుంది. చర్మం ఎర్రబడిన మనిషిని గుర్తుపట్టవచ్చు అని నరసయ్య గౌడ్ రాములు గౌడ్ తో చెప్పాడు. రాత్రిపూట దొంగల బారి నుండి చెట్ల మీద ఉన్న కల్లుకుండలను కాపాడేందుకు గౌడులు దుల్లుమ్మను ఆయుధంగా ఉపయోగించేవారు.

దీన్ని సూచించేటందుకు రచయిత ఈ నవలకు ఆ పేరు ఎంచుకున్నాడు దీనిలో స్వీయ రక్షణ కోసం దుల్దుమ్మ ను వాడిన సందర్భాలు కూడా కనిపిస్తాయి. పూర్వకాలం నుంచి గౌండ్లోల్లు స్వతంత్రానికి పూర్వం పరదేశీయులకు పన్నులు కట్టారు స్వాతంత్రం వచ్చినాక దొరకు, పెత్తందారులకు పన్నులు కట్టారు. ఇలా మెడ మీద కత్తి పెట్టిపన్నులు వసూలు చేసిన దొరలు పెత్తందారుల మీద తిరుగుబాటు తేవడం అదే సమయంలో నరసయ్య గౌడ్ అన్న పరుశురాములు గౌడ్ ఆధ్వర్యంలోని గేరిల్లా దళాలు గడీల మీద దాడులుచేసి గడీలను ధ్వంసం చేసి దొరలను పట్టణాలకు పారిపోయేలా చేస్తారు. దాంతో గౌండ్లోల్లకు 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత పారిశ్రా-మిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసింది. సహకార సంఘాలు ఏర్పాట్లు చేసి లైసెన్సు ఇచ్చింది. చెట్టు పన్ను జుట్టు పన్నుప్రభుత్వఖాతాలోనే జమ చేస్తున్నాయి. సహకార సంఘాలు ఇలా చేసినందుకు దొరలు పెత్తందారులు రాజకీయ నాయకులుగా అవతారమెత్తి గ్రేహౌండ్స్ బలగాలను ఉసిగొలిపి పరశురాములు గౌడ్ను పట్టుకొని చంపించారు. దీంతో పరుశురాములు గౌడ్ కొడుకు నరేందర్ గౌడ్ గెరిల్లా దళంలో చేరినాడు.

నిజాం ప్రభుత్వ కాలంలో రజాకార్ల అరాచకాల నుండి తప్పించుకోవడానికి సామాన్య గౌడులు దుల్దుమ్మకాయను ఆకులో మలిచి రజాకార్ల మీద విసిరేవారు. రజాకార్లు తుపాకులు వదిలి గోక్కుంటున్న సమయంలో గౌడులు రజాకార్ల మీద దాడి చేసి తప్పించుకునేవారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో కూడా దుల్దుమ్మకాయను తమ ఆయుధంగా

ఉపయోగించుకున్నారు. దుల్దుమ్మకాయల బలం చూసుకుని దొరల దోపిడిని ఎదిరించారు. దుల్దుమ్మకాయలు లేకపోతే ఎంతమంది గౌడ్లు చనిపోయేవారో అని నర్సయ్య ఒకానొక సందర్భం లో అంటాడు. ప్రతి ఒక్కరికి ఏదో రూపంలో మేలు చేస్తున్న గవర్నమెంట్ గౌండ్లోలకు మాత్రం ఏ విధమైన మేలు చేయలేదు. గౌండ్లోల్లు దీనవస్థలో ఉన్న సరే ప్రభుత్వానికి మాత్రం పన్ను చెల్లించాలి. అంటే గౌండ్లోల్ల వల్ల ప్రభుత్వమే లాభపడుతది కానీ గౌండ్లోల్లు లాభపడ్డది ఏమీ లేదు.

## కల్లు తీయడం ఒక శాస్త్రీయం

గౌడు వాడే పరికరాలు తాటి, ఈత చెట్లలో రకాలు కల్లులో రకాలు వాటి రుచులు గుణాలు వివరంగా చెప్పబడ్డాయి కళ్ళు పారే ఋతువులు అందుకు సిద్ధం చేసే తీరు ఒక శాస్త్రంలా అనిపిస్తుంది. తాటి చెట్లలో ఆడ మగ రెండు రకాలు ఉంటాయి. మగతాటి చెట్టు గొలక పూత పూస్తుంది ఆ పూత గాలికి ఆడ చెట్టుపై పడుతుంది ఆడదాటి చెట్టుకు ముంజ కాయలు కాస్తాయి తాటి ఈత చెట్లకు మూడు రకాల పన్ను కట్టాలి చెట్టు పన్ను ప్రభుత్వానికి, జుట్టు పన్ను కళ్ళు అమ్ముకునే స్థలానికి, చెట్టు గల భూమి యజమానికి ఇచ్చేది మూడవ పన్ను. ఊరి దొరకు వెట్టి కింద ఎడాదికి ఒకరు రెండు చెట్లు ఇచ్చి వాటి కల్లును గీసి దొర ఇంట్లో పెట్టాలి.

## గౌడుల దేవతలు పూజలు

ఇంకా ఈ నవలలో గౌడుల దేవతలు పూజలు పండుగలు గురించి వివరించారు. కాటమయ్య గౌండ్ల దేవుడు. రేణుక ఎల్లమ్మ వీరి ఆరాధ్య దైవం. మూడేళ్లకోసారి ఎల్లమ్మ పట్నాలు వేస్తారు. ఎల్లమ్మ పట్నాలు వేసుకోవడం అంటే విగ్రహాలను శుభ్రం చేసి అలంకరించి బైండ్ల పూజారులు మేకల జడతలుగా డప్పుల గజ్జలు గరుడ స్తంభం మోత నృత్యాలు వంటకాలు భోజనాలు కలిసి ఊరంతా జాతరగా నడుస్తుంది. గౌండ్లను ఆశ్రయించే గౌడశెట్టిలు మూడేళ్ల కోసారి వచ్చి గౌడ పురాణం పాడి ఇచ్చింది తీసుకొని వెళుతుంటారు. గౌడుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గౌడశక్తులు వారిని ఆశ్రయించడం మానేస్తున్నారు.

ఇంకా ఇందులో గౌండ్లోల్లు ఎల్లమ్మ పట్నాల సమయంలో వాడే పూజా సామాగ్రి పూజా విధానం చాలా స్పష్టంగా చెప్పబడింది. ఎల్లమ్మ తల్లిని తీసుకొని గంగ తీర్థానికి పోవడం మరుసటి రోజు జోగెత్తడం, ఆదివారం పోచమ్మకు చేయడం, తర్వాతి రోజున కూరాళ్లు పట్టడం, బిందెల నీళ్లు నింపుకొని పుట్ట దగ్గరికి పోవడం, ఆ నీళ్లతోనే ఇంటికాడ బోనం వండడం, లంద దగ్గరికి పోయి ఎల్లమ్మ తల్లిని తీసుకువచ్చి అదే రాత్రి బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ దగ్గరికి పోయి ఇక తెల్లారి పొద్దంతా ఎల్లమ్మ నాగవెల్లి, ఎల్లమ్మ పట్నాలు సర్వేసుడు ఇంకా అన్ని ఆనాడే ఇలా ఒకదాని వెనుక ఒకటి వరుసక్రమంలో వివరించినాడు.

దీనిలో గౌడ కులవృత్తి వారు ఉపయోగించే ప్రతి పదానికి అర్థం, వారు వాడే సామాగ్రిని వివరంగా చెప్పాడు. ఒక విధంగా గౌడ వృత్తి పదకోశంగా దీన్ని చెప్పుకోవచ్చు.

ఉదా: గోల నాయం= కళ్ళు ఊరే స్థలం

తాటి మట్టకు ఉండే ఈసే దీన్ని (గరి) అని కూడా అంటారు

పొద్దాడు =తాటి చెట్లలో పొద్దాడు మొగ చెట్లు

పండుతాడు

పరుపుతాడు

తాటి చెట్లు కొన్ని పదాల్లో ముందే గొలలు ఎల్లుతాయి ఇలా ముందే వెళ్లే పొద్దాడు గొలను ఉదామలు అని కూడా అంటారు. బీడు తాళ్లు లేదా కొర్ర చెట్లు =పోయిన సంవత్సరం గీయకుండా వదిలివేసిన చెట్లను కొర్లు అంటారు


కుట్టు పట్టుడు= బొట్లు బొట్లుగా అడవడం

ఇందులో అక్కడక్కడ సందర్భాన్ని బట్టి జాతీయాలు సామెతలు ఉపయోగించారు. రాత్రిపూట దొంగల బారి నుండి చెట్ల మీద ఉన్న కల్లుకుండలను కాపాడేందుకు గౌడులు దుల్ దుమ్మ ను ఆయుధంగా ఉపయోగించేవారు. దీన్ని సూచించేటందుకు రచయిత ఈ నవలకు ఆ పేరు ఎంచుకున్నారు.

## కల్తీ బతుకులు

నిరంతరం ప్రతి జీవి జీవన పోరాటం చేయవల్సిందే. మనిషికి కొన్ని బాధ్యతలు ఎక్కువ ఉంటాయి. విద్య, ఉద్యోగాల కంటే కులవృత్తులపై ఆధారపడిన వారికి ఎన్నో ఒత్తిడిలు ఉంటాయి. అందులో ఆర్థిక ఒత్తిడి గురించి చెప్పవలిసిన అవసరం లేదు. నిజమైన దాని వలే కల్తీ కనిపిస్తుంది కానీ కల్తీ ఏనాటికి నిజం కాదు. స్వార్ధపూరిత ప్రపంచంలో అడుగడుగునా కల్తీ రాజ్యమేలుతుంది. నేటి సమాజంలో నిజమైనదేదో, కల్తీ ఏదో తెలుసుకోవడం సాధ్యమయ్యె పని కాదు. ప్రపంచీకరణ వలన సమాజం రోజు రోజుకి మారిపోతుంది. ఈ రోజున కనిపించినది రేపు ఉంటుదనే నమ్మకమే లేదు. పూర్వపు ఆచారం లేదు, వ్యవహారం లేదు, కులవృత్తి లేదు. కొన్ని మాత్రమే మచ్చుకు అక్కడక్కడ కొంత ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి.

ఈ నవలలో గౌడుల జీవన విధానాన్ని తెలియజేస్తూనే పల్లెటూరులోని భూస్వాములు, పెద్ద మనుషుల తత్వాన్ని చిత్రికరించారు రచయిత. అంతరించిపోతున్న కులవృత్తులు చూపిస్తూనే గ్రామాల్లో మద్యం వేసే చిందులు, ఆటలను చిత్రించాడు. గౌడులు ఎంతో కష్టపడి ఈత, తాటి చెట్లు ప్రాణాలనుకు తెగించి ఎక్కి తమ పొట్ట కూటి కోసం ఎంతో ధైర్యంగా పనులు చేస్తారు. కాని బీర్, విస్కీ మొదలైన విదేశి మద్యాలకు అలవాటు పడిన ప్రజలు గ్రామాల్లోని 'ఈత, తాటి చెట్లు నుండి వెలువడిన, ఆరోగ్యానికి మేలు చేసే కల్లుని తాగడానికి ఇష్టపడకుండా


కల్లు
బతుకులు
నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్

గౌడ్ ల పరిసరాలలోనే విస్కీ తెప్పించుకొని గౌడులనీ, వారు పోసే కల్లుని తిట్టే పాత్ర దీనిలో కనిపిస్తుంది. కల్తీ బతుకులు అనే నవలలో నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ కులవృత్తులను ప్రస్తావిస్తూ వాటిల్లోని కష్టనష్టాలను పాఠకులకు వివరించారు. ప్రాచీన కాలంలో ఉన్నంత మర్యాద నేడు గౌడ కులం వారికి లేదు. వైన్స్ వచ్చిన తరువాత వీరి ఆదాయం కూడా తగ్గిపోయింది. భూస్వాములు, ఆసాముల పెత్తనంలో చితికిపోయిన జీవితాలు ఎన్నో ఉన్నాయి. ఈ నవలలోనూ ఇలాంటి సంఘటనలను ఎన్నో చిత్రించడం కనిపిస్తుంది. ఈ కల్తీ నేడు సమాజంలో వీరవిహారం చేస్తుంది. పాలు, పెరుగు, నూనే మొదలైనవి ఎన్నో కల్తీ చేస్తున్నారు. కొందరు వారి లాభం కోసం ఎందరినో ఇబ్బందులకు గురిచేస్తునారు.

కల్తీ బతుకులు అనే ఈ నవలలో నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ గారు సమాజంలోని కల్తీ బతుకులను ప్రశ్నించడం కనిపిస్తుంది. కల్తీ చేసే వారే ఇతరుల తప్పులని ఎత్తి చూపుతారు. వారి దిక్కు తప్పుపెట్టుకొని ఇతరుల తప్పులని ఎత్తి చూపుతారని నవల మొదటనే చురకలు అంటించారు. "ఎవరు కల్తీ అనే ప్రస్తావన వచ్చినప్పుడు నిందించే వారి బతుకులు కల్తీ బతుకులా? నిందలు మోసే వారి బతుకులు కల్తీ బతుకులా? నిందించే వారి మాట మనస్సు, బంధం, బంధుత్వం కల్తీ, కానీ తాము స్వచ్ఛమైన మనిషులు అనే భ్రమలో ఉంటారు. చేసే

పనిని నాణ్యతతో చేయకుండా తమ ప్రయోజనాలను చూసుకోని వస్తువు లేదా పదార్థాలను నాణ్యత లేకుండా చేయడాన్నే కల్తీ అంటారు.

ఈ నవల లోని పాత్రలు

1. ఆనంద్ గౌడ్

2. సదానందం - కల్లుతాగడానికి వచ్చినవాడు.

3. నాగయ్య - కల్లు తాగడానికి వచ్చినవాడు.

4. ఈరయ్య గౌడ్ - గౌడు.

5. కమల = ఆనంద్ గాడ్ తల్లి

6. కాటమయ్య గౌడ్ - ఎల్ల గాడ్ తండ్రి

7. రాజమౌళి గౌడ్ - కాటమయ్య గౌడ్ (చిన్న కొడుకు)

8. ఎల్లగాడ్ - కొడుకు ఆనంద్ గాడు.

9.ఎల్లవ్వ - కాటమయ్య గౌడ్ భారీ

10. రాజ్ కుమార్ - ఇంగ్లీష్ మందు తాగేవాడు (బోర్, విస్కీ)

11. అనిత - రాజ్ కుమార్

12. మల్లయ్య - 80 సంవత్సరాల పెద్దమనిషి

13.దినేష్

14. శివశంకర్ - దినేష్ తండ్రి

మొదలైన పాత్రలతో కల్తీ జీవితాలను కనులకు కట్టినట్లు చూపించాడు.

ఈ నవల మొదలు కల్లు మండువ, కల్లు మండున చుట్టూ ఈత వనం, తాటి వనం, కల్లు మండువలో కల్లు తాగుతున్నారు అంటూ మొదలైతుంది. ఏ మందు కలపకుండా, నిన్న, మొన్నటి పాత కల్లులని కలుపకుండా రోజు వచ్చిన కల్లుని ఆ రోజే అమ్మడం వలన ఆనంద్ గౌడ్ ఆదాయం తగ్గిపోతుంది. అతని బాధ చూడలేని నాగయ్య నిన్న, మొన్నటి పాత కల్లుని పారబోయకుండా నేటి కల్లులో కలిపి అమ్మితే ప్రజలు ఆనందంగా తాగుతారని హితబోధ చేస్తాడు. కానీ అది వారి ఆరోగ్యానికి హానికరం అని అలా చేయడానికి ఇష్టం లేదంటాడు ఆనంద్ గౌడ్. తమ వృత్తిని, ఆదాయాన్ని పోగొట్టె వైన్ షాపులపై ఫిర్యాదు చెద్దామంటే తమ గౌడ్ కులంలోనే కొందరు ఆ మందు తాగేవారు ఉన్నారని బాధపతారు గౌడ్- కులస్తులు.

రాజ్ కుమార్ గౌడుల కల్లు ముట్టేవాడు కాదు. రోజూ వైన్ షాపు మందునే తాగేవాడు. తాడి చెట్లుకు దగ్గరలోని అతని పొలంలో రోజు తాగేవాడు. అలా ఒకరోజు  రాజ్ కుమార్, ఆనంద్ గౌడ్ తో ఏ తప్పు లేకుండానే గొడవ పడి అతన్నే కొట్టి, చెట్టుకు చేతులు విరిచి కట్టిపేశాడు. ఆనంద్ గౌడ్ ఎదురు తిరుగగల శక్తి ఉన్నా, తనకంటే పెద్దవాడు, భూస్వామి అని ఊరుకుంటాడు. అది తెలిసి దగ్గరలోని గౌండ్లవారు. అనంద్ గౌడ్ తల్లి  అక్కడికి వెళ్ళి జరిగింది విచారించి అతన్ని విడిపించి తీసుకొ ని పెళ్తారు. తెల్లారి రాజ్ కుమార్ గౌండ్ల వారు తామ

పొలంలోకి వచ్చి తనపై దాడి చేశారని పెద్ద మనుష్యలకి పిర్యాదు చేస్తాడు. అదీకాకుండా ఆనంద్ గౌడ్ ఆరోజు తమ తోటలోని కూరగాయలని దొంగతనంగా తెంపుకొని వెళ్ళాడని పిర్యాదులో పేర్కొంటాడు. పెద్దమనుషులు దొరలకు లొంగిపోయి గౌడులదే తప్పుగానిర్ణయించడం జరిగినది. ఈ సంఘటనతో గ్రామాల్లో పెత్తందార్ల పెత్తనం ఎంతగా సాగిందో గ్రహించవచ్చు. ఫలితంగానే యువత తిరుగుబాటుకు ప్రయత్నంచేయడం జరిగినదని అనుకోవచ్చు.

తాటి చెట్టు గొప్పతనాన్ని కింది గేయంలో రచయిత చక్కగా  వర్ణించడం కనిపిస్తుంది.

రాజ్యాన్నేలిన రాముని చరిత్రకు

తాళపత్ర గ్రంధాన్నిరా

రాజ్యాన్నేలిన రాజులకు

ఆర్థిక వనరునురా...

॥ కాల్చొద్దురానన్ను కాల్చొద్దురా॥

జన్మంత మీతోనే ఉండి

కంటికి రెప్పోలే కాపాడితి

నా జాతిని బూడిద చెయ్యకురా

నా బిడ్డల రోడ్డున వెయ్యకురా

॥ కాల్చొద్దురానన్ను కాల్చొద్దురా॥...

జన్మంత మీకే చేవలు

చేసిన తాటిచెట్టునురా

చెట్టునురా తాటిచెట్టునురా..."

తాటి చెట్టు తనకు తాను తన యొక్క గొప్పతనాన్ని చెపుతున్నట్టు రచయిత తాటి చెట్టు యొక్క ఇతివృత్తాన్ని పాఠకులకు అందజేశారు. ఒక చెట్టు తన ఆత్మ కథను చెప్పుకోవడం అనే విషయాన్ని రాయడం అనేది బహుశా ఇదే మొదటిది కావచ్చు.

నవల చివరలో చెడు స్వభావం కలిగిన వారికి కల్లు పోయనందుకు చెట్ల నుండి కల్లు రాకుండా చేయడంతో నవల ముగుస్తుంది. కొందరి కల్తీ వల్ల ఎందరో గౌడ బతుకులకు ఆపదలు కలుగుతున్నాయని రచయిత భావం అయి ఉండవచ్చు. కులవృత్తులు వదిలిపెట్టి ఉద్యోగాలు, లేదా వేరే దేశం అయిన వెళ్ళమని దేవి అనడం వలన గ్రామాల్లోని జీవన విధానం మనకు అర్థమౌతుంది.


**కథల సంపుటి**

**మా బతుకులు**

ఈ కతల సంపుటిలో పన్నెండు కథలు ఉన్నాయి. ఇవన్నీ దాదాపు వృత్తికిసంబంధించినవే ఉన్నాయి.కులవృత్తి, కల్పవృక్షం, కుట్ర, మార్పు, కాలసర్పం, మా బతుకులు, కల్లుమండువ,ధ్వంసం, ముండరాలు, కాటమయ్య, గౌడ పురాణం మరియు

రేణుకా ఎల్లమ్మ అనేవి. పీడిత కులాల్లోంచి వచ్చి, అతి కష్టంగా చదువుకొని తమ చరిత్రను తానే రాసుకునే క్రమంలో కలం సాహిత్యం సృష్టిస్తున్న గీత కార్మికుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ గీత పనిలోని కష్టాలను వేదనలను వాళ్ళ అనుభవాలను అనుభూతులను జీవన సంఘర్షణను కథలుగా రచిస్తున్నారు. గౌండ్లవాళ్ళ బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో తెలిపే కథ "మా బతుకులు " ఈ కథల్లో గౌడ వృత్తి పనివారల పరిస్థితులు, వారిపై ప్రభుత్వ ఉద్యోగుల పెద్దరికం, వాళ్ల జీవన సంఘర్షణ చిత్రించిండు రచయిత. కండ్లపెల్లి దొరల కుటుంబానికి చెందినవారు, సర్పంచిగా కర్ణం పటేన్లుగా, పట్వారిగా ఉండి ఆ గ్రామాలు తమ జాగీర్ అనుకునేవారు. ఆ దొరలు పెట్టే చిత్రహింసలు భరించలేక ఎవరైనా ఎదురు తిరిగితే కట్టేసి కొట్టేవారు. సంవత్సరం పొడుగునా ఆ దొరలకు ఉచితంగా కల్లు పోసేవారు. అబ్కారి వాళ్ళు తాటి, ఈత చెట్లకు తప్పుడు లెక్కలు కట్టి అధిక మామూళ్లు వసూలు చేసేవారు.రైతులు భూమిలో రసాయనిక మందులు వాడడం వల్ల తాటి చెట్లు పూర్వం లాగా కల్లు పారడం లేదు. కల్లులో ఒకప్పటి ఔషధ గుణాలు ఇప్పుడు లేవు, కల్లు వాసనా లేదు అని ఇలా అనేక రకాల సమస్యల గురించి రచయిత మా బతుకులు కథాంశం ద్వారా తెలియజేశాడు.

గౌండ్లవాళ్ళ బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో తెలిపే కథే "మా బతుకులు" చదువుకునే అవకాశాలు అసలే లేని దుర్భర పేదరికంలో పుట్టి, చదువుకొని రచయితగా జీవితాన్ని గెలుచుకున్న వ్యక్తి కథ ఇది. ఆ రచయిత పుస్తక ముద్రణకు ఒక్క రూపాయి


మా బతుకులు
నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్

అయినా ఇవ్వని కుల పెద్దలు కట్టుకోవడానికి బట్టలు లేకపోయిన, తినడానికి తిండికి లేకపోయినా నవలలు రాసే తెలివుందా..? నీకు అని హేళన చేశారు. ఎల్లమ్మ గుడి నిర్మాణానికి మాత్రం లక్షలకొద్ది డబ్బులు వసూలు చేస్తారు కాని అవసరం ఉన్నవాళ్లకు సహాయం చేయరు. ఇలాంటి పరిస్థితులు మారాలన్న ఆశను వ్యక్తం చేశాడు రచయిత.

**కుట్ర**

కల్లు అమ్మే స్త్రీల బాధలను తెలిపే కథ ఇది. "కుట్ర" బీడీల మీద డేంజర్ బొమ్మల గూర్చి రాసిన ఈ వాక్యాలు అందులోని కుట్రను తెలుపుతాయి."గవ్విటి మీద ఎందుకు పెట్టలేరు డేంజర్ బొమ్మలు..... బీడీల మీద పెడితే బీడీలు తాగుడు బంధయితే సిగరెట్లు ఎక్కువ అమ్ముడువోతాయి...కల్లు అమ్ముడు బందయితె బీర్లు, విస్కీలు ఎక్కువ అమ్ముడు వోతాయి. గట్లయితే గవర్నమెంటోల్లకు లాభం. గిట్ల పేదోల్లు బతుకుతె వాళ్లకేమత్తది.. అని రచయిత తన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రత్యామ్నాయ లేమీ చూపకుండా బీడీ, కల్లు బందు చేస్తామనడం అన్యాయమే అవుతుంది. బీడీ,కల్లు వద్దన్నవాళ్ళు సిగరెట్లు, బ్రాందీలు ఎందుకు వద్దనరని ప్రశ్నిస్తున్నాడు. బడుగు వర్గాల వాళ్లు పారిశ్రామికీకరణ, ప్రపంచీకరణ గ్రామీణ వృత్తులను అడుగంటించటం ఈ దేశంలో గొప్ప విషాదం. ముఖ్యంగా వృత్తి పనులకు ప్రత్యామ్నాయాలు చూపుతూ పారిశ్రామికీకరణ జరుగుంటే గ్రామాల్లో ఇంత సంక్షోభం ఉండేది కాదు.

## మార్పు

మా బతుకులు అనే కథ సంపుటిలోని 'మార్పు' అనే కథలో తాగుడుకు బానిసై బాధ్యత లేకుండా ఉన్న భర్త ప్రవర్తనలో మార్పు తీసుకురావడం గూర్చి రచయిత "స్త్రీ ప్రేమ ప్రవాహం లాంటిది. ప్రవాహం ఎత్తు పల్లాల మీది నుంచి ప్రవహించినట్లు స్త్రీ ప్రేమ తల్లి తండ్రి మీది నుంచి భర్త మీదికి చివరికి పిల్లల మీదికి ప్రవహించి అక్కడ స్థిరపడుతుంది అని పేర్కొన్నాడు. ఒక కష్టం తర్వాత వచ్చిన సుఖం ఒక దుఃఖం తర్వాత వచ్చిన ఆనందంలో ఉండే నిజమైన సంతోషం ఏమిటో మార్పు కథ ద్వారా రచయిత తెలియజేశారు.

కల్లుమండవ, ధ్వంసం అనేవి గౌడ కుల మూలాలను తెలిపే కథలు. వాళ్ల బతుకు మూలాలు తాతలు ముత్తాతల్లో ఉన్నాయి. కళ్ళు దొంగలు ఈత చెట్ల మీద గ్యాస్ పోసి నిప్పంటించిన దుర్మార్గాన్ని తెలిపే కథ ధ్వంసం. కల్లును దొంగిలించి తాగే వాళ్లు కొందరైతే దొరల రూపంలో ఉన్న దొంగలు కొందరు. కొందరు ప్రత్యక్షంగా కొందరు పరోక్షంగా గీత పని వాళ్ళపై దోపిడీ దౌర్జన్యాలు చేస్తున్నారు. ఆచారం పేరుతో భర్త చనిపోయిన స్త్రీ ఆత్మ గౌరవాన్ని మంట కలుపుతున్న సమాజం గూర్చి చెప్పిన కథ ముండరాలు. గౌడుల కులదైవం కాటమయ్య గూర్చిన కథలు ఇందులో ఉన్నాయి. ఈ పుస్తకంలోని కథలన్నీ గౌండ్ల వాళ్ళ జీవితాలకు గూర్చి సంస్కృతి గూర్చి జీవన మూల్యాలకు వచ్చి సంఘర్షణ గూర్చి ఆ కులంలో పుట్టి అదే వృత్తిలో బతుకుతున్న రచయిత కలం నుండి వెలువడిన యదార్థ జీవిత యధార్థ దృశ్యాలు.

**మా బతుకులు - కథల సంపుటి**

ఈ కతల సంపుటిలో పన్నెండు కథలు ఉన్నాయి. ఇవన్నీ దాదాపు వృత్తికిసంబంధించినవే ఉన్నాయి.కులవృత్తి, కల్పవృక్షం, కుట్ర, మార్పు, కాలసర్పం, మా బతుకులు, కల్లుమండువ,ధ్వంసం, ముండరాలు, కాటమయ్య, గౌడ పురాణం మరియు రేణుకా ఎల్లమ్మ అనేవి.

పీడిత కులాల్లోంచి వచ్చి, అతి కష్టంగా చదువుకొని తమ చరిత్రను తానే రాసుకునే క్రమంలో కలం సాహిత్యం సృష్టిస్తున్న గీత కార్మికుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ గీత పనిలోని కష్టాలను వేదనలను వాళ్ళ అనుభవాలను అనుభూతులను జీవన సంఘర్షణను కథలుగా రచిస్తున్నారు. గౌండ్లవాళ్ళ బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో తెలిపే కథ "మా బతుకులు " ఈ కథల్లో గౌడ వృత్తి పనివారల పరిస్థితులు, వారిపై ప్రభుత్వ ఉద్యోగుల పెద్దరికం, వాళ్ల జీవన సంఘర్షణ చిత్రించిండు రచయిత. కండ్లపెల్లి దొరల కుటుంబానికి చెందినవారు, సర్పంచిగా కర్ణం పటేల్లుగా, పట్వారిగా ఉండి ఆ గ్రామాలు తమ జాగీర్ అనుకునేవారు. ఆ దొరలు పెట్టే చిత్రహింసలు భరించలేక ఎవరైనా ఎదురు తిరిగితే కట్టేసి కొట్టేవారు. సంవత్సరం పొడుగునా ఆ దొరలకు ఉచితంగా కల్లు పోసేవారు.

అబ్కారి వాళ్ళు తాటి, ఈత చెట్లకు తప్పుడు లెక్కలు కట్టి అధిక మామూళ్లు వసూలు చేసేవారు.రైతులు భూమిలో రసాయనిక మందులు వాడడం వల్ల తాటి చెట్లు పూర్వం లాగా

కల్లు పారడం లేదు. కల్లులో ఒకప్పటి ఔషధ గుణాలు ఇప్పుడు లేవు, కల్లు వాసనా లేదు అని ఇలా అనేక రకాల సమస్యల గురించి రచయిత మా బతుకులు కథాంశం ద్వారా తెలియజేశాడు.

గౌండ్లవాళ్ళ బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో తెలిపే కథే "మా బతుకులు" చదువుకునే అవకాశాలు అసలే లేని దుర్భర పేదరికంలో పుట్టి, చదువుకొని రచయితగా జీవితాన్ని గెలుచుకున్న వ్యక్తి కథ ఇది. ఆ రచయిత పుస్తక ముద్రణకు ఒక్క రూపాయి అయినా ఇవ్వని కుల పెద్దలు కట్టుకోవడానికి బట్టలు లేకపోయిన, తినడానికి తిండికి లేకపోయినా నవలలు రాసే తెలివుందా..? నీకు అని హేళన చేశారు. ఎల్లమ్మ గుడి నిర్మాణానికి మాత్రం లక్షలకొద్ది డబ్బులు వసూలు చేస్తారు కాని అవసరం ఉన్నవాళ్లకు సహాయం చేయరు. ఇలాంటి పరిస్థితులు మారాలన్న ఆశను వ్యక్తం చేశాడు రచయిత.

**కుట్ర**

కల్లు అమ్మే స్త్రీల బాధలను తెలిపే కథ ఇది. "కుట్ర" బీడీల మీద డేంజర్ బొమ్మల గూర్చి రాసిన ఈ వాక్యాలు అందులోని కుట్రను తెలుపుతాయి."గవ్విటి మీద ఎందుకు పెడ్తలేరు డేంజర్ బొమ్మలు..... బీడీల మీద పెడితే బీడీలు తాగుడు బంధయితే సిగరెట్లు ఎక్కువ అమ్ముడుపోతాయి...కల్లు అమ్ముడు బందయితె బీర్లు, విస్కీలు ఎక్కువ అమ్ముడు పోతాయి. గట్ల యితే గవర్నమెంటోల్లకు లాభం. గిట్ల పేదోల్లు బతుకుతె వాళ్లకేమత్తది.. అని రచయిత తన ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రత్యామ్నాయ లేమీ చూపకుండా బీడీ, కల్లు బందు చేస్తామనడం అన్యాయమే అవుతుంది. బీడీ,కల్లు వద్దన్నవాళ్ళు సిగరెట్లు, బ్రాందీలు ఎందుకు వద్దనరని ప్రశ్నిస్తున్నాడు. బడుగు వర్గాల వాళ్లు పారిశ్రామికీకరణ, ప్రపంచీకరణ గ్రామీణ వృత్తులను అడుగంటించటం ఈ దేశంలో గొప్ప విషాదం.

ముఖ్యంగా వృత్తి పనులకు ప్రత్యామ్నాయాలు చూపుతూ పారిశ్రామికీకరణ జరుగుంటే గ్రామాల్లో ఇంత సంక్షోభం ఉండేది కాదు.

## మార్పు

మా బతుకులు అనే కథ సంపుటిలోని 'మార్పు' అనే కథలో తాగుడుకు బానిసై బాధ్యత లేకుండా ఉన్న భర్త ప్రవర్తనలో మార్పు తీసుకురావడం గూర్చి రచయిత "స్త్రీ ప్రేమ ప్రవాహం లాంటిది. ప్రవాహం ఎత్తు పల్లాల మీది నుంచి ప్రవహించినట్లు స్త్రీ ప్రేమ తల్లి తండ్రి మీది నుంచి భర్త మీదికి చివరికి పిల్లల మీదికి ప్రవహించి అక్కడ స్థిరపడుతుంది అని పేర్కొన్నాడు. ఒక కష్టం తర్వాత వచ్చిన సుఖం ఒక దుఃఖం తర్వాత వచ్చిన ఆనందంలో ఉండే నిజమైన సంతోషం ఏమిటో మార్పు కథ ద్వారా రచయిత తెలియజేశారు.

కల్లుమండవ, ధ్వంసం అనేవి గౌడ కుల మూలాలను తెలిపే కథలు. వాళ్ల బతుకు మూలాలు తాతలు ముత్తాతల్లో ఉన్నాయి. కళ్ళు దొంగలు ఈత చెట్ల మీద గ్యాస్ పోసి నిప్పంటించిన దుర్మార్గాన్ని తెలిపే కథ ధ్వంసం. కల్లును దొంగిలించి తాగే వాళ్లు కొందరైతే దొరల

రూపంలో ఉన్న దొంగలు కొందరు. కొందరు ప్రత్యక్షంగా కొందరు పరోక్షంగా గీత పని వాళ్ళపై దోపిడీ దౌర్జన్యాలు చేస్తున్నారు. ఆచారం పేరుతో భర్త చనిపోయిన స్త్రీ ఆత్మ గౌరవాన్ని మంట కలుపుతున్న సమాజం గూర్చి చెప్పిన కథ ముండరాలు. గౌడుల కులదైవం కాటమయ్య గూర్చిన కథలు ఇందులో ఉన్నాయి. ఈ పుస్తకంలోని కథలన్నీ గౌండ్ల వాళ్ళ జీవితాలకు గూర్చి సంస్కృతి గూర్చి జీవన మూల్యాలకు వచ్చి సంఘర్షణ గూర్చి ఆ కులంలో పుట్టి అదే వృత్తిలో బతుకుతున్న రచయిత కలం నుండి వెలువడిన యదార్థ జీవిత యధార్థ దృశ్యాలు. **సర్పంచ్ కథల సంపుటి**

నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రాసిన మరొక గొప్ప కథల సంపుటి సర్పంచ్ తన గ్రామంలో తన చుట్టూ జరిగిన యదార్థ సంఘటనలను ఆధారం చేసుకుని రాయడం జరిగింది.ఈ సంపుటిలో మంత్రి, భూమి, పోరామ్బోకు, తుమ్మచెట్లు, ఆదర్శం, అక్క, సర్పంచ్, ఉపాధి, హనుమంతుని పాదాలు, ఉప్పులం, లేఖకుడు అనే పదకొండుకథలు గలవు.

1964 సంవత్సరంలో నూ 1986వ సంవత్సరంలో వచ్చిన పంచాయతీరాజ్ చట్టం తో పాటు బిపిఆర్ విటల్ కమిటీ సిఫారసు 1994 మరో పంచాయతీరాజ్ శాసనం అమల్లోకి వచ్చిందని చెబుతూ దాని ద్వారా ఏర్పడిన సర్పంచుల వ్యవస్థలో అణగారిన వర్గాలకు రావలసిన ప్రభుత్వ పథకాలను గద్దల్లా ఎలా తన్నుకుపోయారో తన వాడి కోసం ఈ కథల్లో చక్కగా వివరించారు. ఈ కథల్లో గ్రామానికి పెద్దదిక్కుగా ఉండే సర్పంచ్ చేసిన భూకబ్జాలు

మరియు దీపం పథకం ద్వారా అనర్హులకు లబ్ధి చేర్చినప్పుడు ప్రజల తిరుగుబాటు అంతేకాకుండా యూత్ పిల్లలు మధ్యలో తోలుతుంటే వీళ్లను మందలించినందుకు సర్పంచ్కు జరిగిన పరాభవం ఇలా సర్పంచ్ అనే కథల్లో కష్టాలు కన్నీరు తిరుగుబాటు అన్నీ కళ్ళకు పట్టినట్టుగా చూపించారు అంతేగాక ఈ కథల్లో గ్రామీణులు మాట్లాడుకునే యదార్థ భాషా పదాలు ఉన్నవి ఉన్నట్టుగా చూపించడం తెలంగాణ భాషా పదాలకు జీవం పోసినట్లుగా కనిపిస్తాయి.

కడుపు మండితే తిరుగుబాటు వస్తుంది అని లెనిన్ అన్న మాటలు అక్క అనే కథలో శాంతక్క గురించి సర్పంచ్ ఎలా  కాగలిగిందో వివరించారు.

సర్పం + పంచ్= సర్పంచ్( ఐదు తలల నాగుపాము) పేదల పట్ల విషయం చిన్న విష సర్పం అని అంటాడు. పడగనిడలో బతికే పేద ప్రజలు తిరగబడితే విష 'సర్పం' చులు ఉంటారా అని ప్రశ్నిస్తాడు?

కేవలం కొందరు సర్పంచుల కారణంగా డీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య భావన దెబ్బతీస్తుందని అంతేకాకుండా ప్రజాప్రతినిధులైన సర్పంచుల పాలన పరిశీలిస్తే ప్రభుత్వమంటే నియంతృత్వం అనే భావన ప్రజల్లో కలుగుతుందని రచయిత ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సర్పంచ్ అనే కథల సంపుటిలో మొత్తం 11 కథలు ఉన్నాయి.

ప్రధానంగా గ్రామాలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి బి ఆర్ జి ఎఫ్ గ్రామీణ ఆరోగ్య పథకము పశుక్రాంతి పథకం పనికి ఆహార పథకం ఉపాధి హామీ పథకము వృద్ధాప్య

పింఛను పథకం భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ పథకం ల్యాండ్ ఇన్వెంటరీ పథకము ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఇందిరా ఆవాస్ యోజన పథకం లాంటి ఎన్నో పథకాలు గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడితే ఇందులో సర్పంచుల చేతివాటం గురించి చక్కగా వివరించారు.

## నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రచనాల్లోని సాంస్కృతిక అంశాలు

### రేణుక ఎల్లమ్మ కథ:

పరమ శివుని చెమట వల్ల భూమి మీద ఉన్న ఒక పుట్ట మీద మొలిచిన పత్తి చెట్టు ఆకులో పడగ ఆ ఆకులో ఎల్లమ్మ అ పాప రూపంలో పుడుతుంది. పెరిగి పెద్దయ్యాక పెళ్లి చెద్దాం అని శివుడు స్వయంవరం పెడితే ఎల్లమ్మ బావా అయిన క్రూరమైన వ్యక్తి కార్తవీర్యార్జునుడు వస్తాడు, జమదగ్ని ముని, పలువురు వస్తారు. ఎల్లమ్మ తల్లి జమదగ్ని మహాముని మెడలో వరమాల వేసి జమదగ్నితో కళ్యాణం చేసుకుంటుంది. ఇది శివునికి నచ్చదు. అలా అడవిలో ఎన్నో కష్టాలు పడినాక, జమదగ్ని తపస్సులో ఉండగా నన్ను చేసుకోలేదు అన్న కోపంతో కార్తవీర్యార్జునుడు జమదగ్నిని బాణంతో కొట్టగా అతను కోమాలోకి వెళ్తాడు. ఎల్లమ్మ రోధించి కొన ఊపిరితో ఉన్న భర్తతో స్వామి మీరు బ్రతకలంటే ఏం చేయంలి అని అడగగా ఏడు కొత్త కుండలలో, వడ్లు మోచేతితో దంచి, పెద్ద బండల మీద బోనం ఏడు అంతస్తులు పెట్టి క్రింద పెట్టుకుండా శరీరం మీద పెట్టుకొని సూర్యరశ్మితో బోనం చేసి ఎంగిలి కాకముందు నాకు పెట్టాలని







చెబుతాడు. కానీ అదంతా తేలికకాదని, ఎల్లమ్మ తల్లి పార్వతి వద్దకెల్లి అడుగుతుంది. శివుడు కోపంతో ఏం చెప్పడు చేయడు.

దానితో కోపం వచ్చిన ఎల్లమ్మ శివుని జట్టు పట్టుకొని నేలన పడగొడుతుంది దానితో కోపంతో శివుడు ఆడదానికి ఇంత కోపమా అని రాబోవు కాలంలో మీ ఆడ జాతి ప్రతి నెల బట్టకు, మండువకు దూరం ఉందురుగాక, మీ శక్తి నశిస్తుంది అని శాపం ఇస్తాడు. తర్వాత శాంతించి బోనం గురించి చెబుతారు. ఎల్లమ్మ బోనం చేసి ఎత్తుకొని పోయేదారిలో కార్తవీర్యార్జునుడు మాయ వేషంలో బిచ్చగాడిగా మారి ఎల్లమ్మను అన్నము అడగగా ఆమె పెడుతుంది. అన్నము ఎంగిలి అవుతుంది. నీ పరిహారం భంగం చేసా అని కార్తవీర్యార్జునుడు నవ్వుతాడు. ఎల్లమ్మ రోధిస్తూ భర్త జమదగ్ని దగ్గరికెళ్తుంది. అతడు చనిపోతాడు అతని దహన సంస్కరాలు చేసి ఏడుస్తుంది.

ఎల్లమ్మకు పెద్ద కొడుకు పరుశరాముడు , మరో నలుగురు పుత్రులు, కూతురు నీలగౌరి పుడతారు. పెద్ద వాళ్ళై ఆడుకునే దగ్గర మీ అయ్యా ఎవడురా! అని హేళనగ ఒక ముసలిది తిట్టగా కోపంతో పరశరాముడు గండ్ర గొడ్డలితో ఎల్లమ్మను తండ్రి జాడ చెప్పనుని వెంబడిస్తాడు. ఆమె తప్పించుకుంటూనే ఉంటుంది. ఆ బాధతో అన్ని ఇళ్లు తిరుగుతు ఎల్లమ్మ చివరికి మాదిగల ఇంటిలో లంద గోళం (ఎద్దు తోళ్ళు నాన బెట్టే గోళం)లో దాక్కుంటుంది.

అది తెలిసిన పరుశ రాముడు చెల్లి, తమ్ములతో ఒగ్గు, బైండ్ల వేషాలు కట్టి పట్నం వేసి, ఎల్లు ఎల్లవే యెల్లమ్మ అంటు కేకలు వేస్తాడు. చివరికి ఎల్లమ్మ శక్తి స్వరూపునిగా 8 చేతులతో బైటకి వచ్చి, పరుశరామున్ని తొక్కి త్రిశూలంతో నేను ఆది శక్తినిరా! అని చెబుతుంది. నిజం తెలుసుకున్న వారు  తండ్రి జాడ తెలుకుని, ఒక విద్యతో నాన్నని బ్రతికించుకుంటారు. కేవలం పెండ్లి అయిన ఎల్లమ్మ - జమదగ్నిలకు ఘనంగా పందిరి వేసి, ఏర్పాట్లు చేసి, బైండ్ల, ఒగ్గు వారితో వాయిద్యలతో, శివుడు ,పార్వత్రి సమక్షంలో పరశరాముడు తల్లి  తండ్రికి నాగవెల్లి జరిపించడంతో కథ ముగుస్తుంది. ప్రతీ ఊరిలో విగ్రహ రూపంలో కొలువై ఉంటారు. భక్తులు ఎల్లమ్మను కొలవడం పూజించడం చూసి ప్రక్కన ఉన్నా జమదగ్ని గునుక్కోగా ఎల్లమ్మ ఇంతా ఓరవలేవా? అని ఎడమ చేతతో భర్త తల మీద క్రిందక అనడంతో అతడు చిన్నగా, ప్రతి ఎల్లమ్మ గుడిలో ఎల్లమ్మ విగ్రహం  పెద్దగా ఉంటుంది.

## ఎల్లమ్మ పట్నాలు

## శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాామునిలా కళ్యాణం:

గౌడులు అందరు 5 ఏండ్లకోసారి ఎంతో ఘనంగా వారం 7 రోజులు పంచ ముగ్గులతోపట్నాలు వేసి బోనాలు, యాట బలులతో పెద్దగ చేస్తారు. ఎల్లమ్మ జమదగ్నిలకు పట్నం వేసి అందులో కళ్యాణం చేస్తారు. ప్రతి ఊరిలో, గౌండ్లోళ్ళు తాటి ఈత  వనాలలో గుడి నిర్మించి అందులో పెద్ద ఎల్లమ్మ విగ్రహం, తన భర్త తన పరివారం విగ్రహాలు ప్రతిష్టస్తారు . అలాగే

కళ్యాణం కోసం పంచలోహాలతో చేసిన విగ్రహం  కూడా ఉంటుంది. గఢ పావనం ఉంటుంది. ఎల్లమ్మ పట్నాలు వేసి  పూజలు చేయుటకు బైండ్ల వారుంటారు. జమిడిక నాదాలతో ఎల్లమ్మను కొలుస్తారు.మొదటి రోజు గౌండ్ల కులం పెద్ద మనిషి అయిన పెద్ద గౌడ్ ఇంటి నుంచి పంచలోహ  విగ్రహం, గడ పావనమును గంగా స్నానానికి తీసుకెళ్తారు. బైండ్ల నాదాలతో గంగకు వెళ్తారు. అక్కడ గంగమ్మ తల్లికి  యాట కోసి, పట్నం వేసి, తెప్పె వదిలి ఇంటికొస్తారు.

2వ రోజు గౌడ కులస్తుల అందరి ఇంటింటికి దేవుడిని, పెద్ద గౌడ కుల పెద్ద పట్టుకొని ఆడపడుచుల మంగళహారతులతో, బైండ్ల చప్పుడుతో గడపావనం అంటే ఒక పెద్ద పోడవాటి కర్రకు చివర వేపాకులు,కొత్త  జాకెట్ కనుములు కట్టి, పసుపు కుంకుమలతో పూజించి తలో ఒకసారి గౌండ్ల కులం మగవాళ్ళు పట్టుకొని పైకి ఊపుతు ఉంటారు. దీని అర్థం  ఎల్లమ్మ వస్తుంది అన్న సంకేతం. ఇలా 2వ రోజు ఇంటింటికి జోగుకు బియ్యానికి తిరుగుతారు. ఒడి బియ్యం, వస్త్ర కానుకాలు, కట్నం కూడా పెడతారు చివరికి పెద్ద గౌడు ఇంటికి చేరుకుంటారు.

3వరోజు గౌడులు పోచమ్మకి బోనాలు చెల్లిస్తారు. 4వరోజు గౌడులు అందరు పెద్ద గౌడు ఇంటికి కుండలు, కుంకుమ, పసుపుతో అలకరించి అందరు ఆడపడుచులు కుండలు పట్టుకుని, కుల పెద్ద ఎల్లమ్మ విగ్రహానికి కొత్త గంపలో వుంచి ఎత్తుకుంటాడు. ఒక గంప, త్రిశులం బైండ్ల నాదాలతో గడపావనం ఊపుతు పైకి ఎగిరిస్తు ఆట పాటలతో తాటి వనంలో గుడి దగ్గర పుట్ట దగ్గిరికెల్లి. కుండలలో నీరు తిసుకెళ్ళి పుట్ట చుట్టు నీరు పోసి, బైండ్ల కథ పాటలతో పుట్ట

మీద పట్నం వేస్తారు. ఇలా పట్నం వేసి పట్నం మీద కుడుక పాలు దీపం నైవేద్యం పెట్టి, గుగ్గిల్లం మైసాచ్చి పొగలు వేస్తారు. దీన్ని పుట్టకు ఈ పూజను పుట్ట బంగారం తెచ్చుడు అంటారు. పుట్ట మీద గంప బోర్లించి ఎల్లమ్మ కథను చెబుతారు. తర్వాత గంప తీస్తారు. అక్కడ ఎల్లమ్మ శక్తితో పుట్ట కొంచెం పెరుగుతుంది. ఆ మట్టిని గంపలో తెచ్చి గుడిలో దేవత గద్దెకు వేస్తారు. తిరిగి ఇంటికొచ్చి రాత్రి బైండ్ల వారితో చప్పుల్లతో కలిసి గౌడులందరు ఊరేగింపుగా మాదిగల ఇండ్లలో లందగోళం దగ్గరకెల్లి మాదిగల కుల పెద్ద ఇంటిలో లందగోళం వుంటుంది. ఎల్లమ్మ పరుశరాముడు అయిన కొడుకు బాధ భరించక మాదిగల లందలో తలదాచుకుంటుంది. అందుకే గౌడులు దాక్కున్న ఎల్లమ్మను తేవడానికి లందగోళం వద్దకు డప్పు దరువులతో వెళ్ళి, ఎల్లు ఎల్లు ఎల్లమ్మ అని పాటలు పాడతారు. లందగోళం దగ్గర పట్నం వేస్తారు. లందగోళంలోని నీరు పైకి పొంగగానే దేవత వచ్చిందని మేకను బలి ఇచ్చి . అందరు ఇంటికెళ్లి మరుసటి రోజు రాత్రి సమయలో ఎల్లమ్మకు బోనాలు గౌడ్లందరూ తీసుకెళ్తారు. కుల పెద్ద ఇంటి నుండి ఏడు అంతస్తుల బోనం ఏడు కుండలు ఒకదానిపై ఒకటి పెట్ట కుల పెద్ద భార్య ఎత్తుకుని, అతడు విగ్రహం పట్టుకొని గుడికి వెళ్తారు. అక్కడ పట్నం వేసి, విగ్రహానికి పుజాలు చేసి, మేకలు బలిస్తారు. ఎల్లమ్మ కథ చెబుతారు. అదే రోజు గౌండ్ల అందరు కలిని బైండ్ల వారితో ఎల్లమ్మ-జమదగ్నిలకు పట్నం వేసి పాల నెయ్యి కుడుక పెడుతారు,మంగళహారతి, గరిగ బుడ్డి ఉంచుతారు,ఐరెండ్ల పూజ చేసి పెండ్లి జరిపిస్తారు. తర్వాత నాగెల్లి చేస్తారు. బోనాలు

సమర్పిస్తారు. కట్నాలు కానుకలు సమర్పిస్తారు. కల్లు శాఖలు పోస్తారు. బండారు పసువు కుంకుమలతో,మంగళహరతులతో బోనాల పరమాన్నాలతో శ్రీ రేణుక ఎల్లమ్మను పూజిస్తారు. వేప ఆకులలో మేకను పడుకోబెట్టి జోల పాడుతారు. ఆ మేక కదలకుండా అలాగే పడుకుంటుంది. దీన్ని  మేకను మత్తగొల్పడం అంటారు. ఎల్లమ్మ పెండ్లి చేసి అక్షింతలు వేసి ముగిస్తారు. గౌండ్ల వారికి ఇదొక పెద్ద పండగ. అందరు బంధువులు వస్తారు. ఊరిలో మిగతా కులలావారు కూడా పాల్గొంటారు. రేణుక ఎల్లమ్మ ఎన్నో కష్టాలు పడిందని అంటారు. మళ్ళీ 5 సంవత్సరాలకు ఈ పెద్ద పండగ చేస్తారు. కన్నుల పండుగగా జరుపుతారు.ప్రతి ఆచారం వెనక ఎన్నో అర్థాలుంటాయి.

## పరిశోధక విద్యార్థుల ప్రశ్నలు - రచయిత సమాధానాలు

**నందిని:** *ఇలా అన్యాయానికి ఎదిరిస్తూ రాయడం వల్ల మీ ఊరు వాళ్ళతో ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నారు?*

**రచయిత:** నేను అన్యాయాన్ని ఎదిరించినపుడు ఊళ్ళో వాళ్ళు ఎవరు కూడా నాకు అండగా నిలబడలేదు. మా కూలం వాళ్ళు కూడా నాకు అనుకూలంగా మాట్లాడలేదు. నేను ఈ సమస్యల నుండి బయటపడడానికి ఎన్నో మాటలు పడ్డాను. నేను అన్యాయన్ని ఎదురించినప్పుడు మా ఊరి వాళ్లు అందరూ కలిసి నన్ను ఎదురించనివ్వకుండా చేసారు. నన్ను భయపెట్టడానికి ప్రయత్నించారు. నా భార్య, పిల్లలు నాకు చాలా అండగా నిలబడ్డారు. కులంలో వారు కూడా అండగా నిలబడలేదు.

నేను సర్పంచ్ అనే నవల రాసినప్పుడు నన్ను ఆ సర్పంచ్ పాములతో పోలుస్తున్నారని అన్నారు. బెదిరింపులు కూడా వచ్చాయి. ఈ సర్పంచ్ అనే నవలను సర్పంచుల మోసాలగురించి ఉంటుంది. వారు చేసిన అన్యాయాల గురించి ఊరి ప్రజలందరికి తెలిసేల రాసాను. కానీ నేను ఎవరికీ భయపడలేదు. అన్యాయాలను అడ్డు కుందామని ఈ నవలను ముద్రించాను. ఈ సర్పంచ్ అనే నవల 2011 లో వెలువడింది. ఈ నవల ద్వారా ప్రజలందరికి రాజకీయ అన్యాయాలను తెలియజేసాను. మా కూలం వాళ్ళు ఎందుకు ఈ నవలను రాయడం, వృత్తి చేసుకుంటు బ్రతికేవాళ్ళం, అంటూ నన్ను ఈ నవలను రాయకుండా అపుదమని

ప్రయత్నాలు చేశారు. ఈ నవల అర్ధము "సర్" అంటే సర్పము అని సర్పంచ్ ను పాముతో పోల్చి విషములాగా ఉంటారని చెప్పాను.

**నందిని:** ***మీ తరువాత రచన ఏమైనా ఉన్న దా?***

**రచయిత:** నేను ప్రస్తుతం జజ్జమాని అనే నవలను కొనసాగిస్తున్నాను. జజ్జమాని అంటే వస్తుమార్పిడి అని అర్ధం. వస్తుమార్పిడి అనగా డబ్బు వంటి మార్పిడి మాధ్యమాన్ని ఉపయోగించకుండా ఒక వస్తువుకు బదులు మరోక వస్తువు లేదా సేవ యొక్క వ్యాపారం. వస్తు మార్పిడి ఆర్ధిక వ్యవస్థ అనేక విధాలుగా ద్రవ్య అర్ధిక వ్యవస్థ నుండీ భిన్నంగా ఉంటుంది. ప్రాథమిక వ్యత్యాసం ఏమిటంటే వస్తువులు మరియు సేవలు వెంటవెంటనే మార్పిడి చేయబడుతాయి మరియు పరస్పరం వుంటుంది.

**బైరి సంపత్:** ***మీరు రాసిన దుల్లుమ్మ నవలలో మీ ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ అని చెప్పారు కదా!ఆ దేవత పండగ పట్నాలు ఘనంగా చేస్తారట కదా! ఆ పండగగురించి మాకు తెలపండి?***

**రచయిత:** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి. మావురాల ఎల్లమ్మ అని కూడా అంటారు. ఈ దేవత మా కులదైవం మా గౌండ్ల వారికి ఇంటి ఆడబిడ్డ పూర్వకాలంలో ఎల్లమ్మ తల్లిని తండ్రి జాడ జమదగ్ని కోసం తమ కొడుకు పరుశ రాముడు కష్టాలు పెట్టిన వేళ ఆ తల్లి దాహముతొ ఈత,

వైశాఖ వనంలోకి వచ్చితాడు ఎక్కిన ఎల్లగౌడ్ని దాహంగా ఉందని కల్లు అడుగుతే అతడు పోసి తల్లి దాహం తీర్చడంతో. రానున్న కాలంలో మీ ఇంటి ఇల వేల్పునై కొలువుంటా, కల్లు పారిస్తే పాడి పంట రక్షిస్తా అని దీవేన ఇస్తుంది.

**మానస:** ***దుల్దుమ్మ నవలను మీరు ఎప్పుడు రాసారు? ఆ నవల గురించి తెలపండి?***

**రచయిత:** నేను దుల్దుమ్మ నవలను 2017 లో రాసాను. ఈ నవల ఆత్మరక్షణ గురించి తెలియజేస్తుంది. అంటే ఆ కాలంలో సామాన్యుల వద్ద కత్తులు, తుపాకులు లాంటి ఆయుధాలు లేవు. పూర్వంలో మనల్ని మనం కాపాడుకోవడం ఎలా? అందుకే ఈ స్వీయరక్షణ కోసం ఉద్యమాలలో దుల్దుమ్మ ఉపయోగించేవారు. ఈ దుల్దుమ్మ చెట్టు మనలాంటి సామాన్యులకు ప్రకృతి ప్రసాదించిన ఒక ఆయుధం. దీనిని అంటిస్తే విపరీతమైన దురద వస్తుంది. అయితే దీనిని మేము చిన్నప్పుడు ఆటపట్టించడానికి దుల్దుమ్మ అంటించి, వాళ్ళు గోక్కుంటుంటే ఆనందపడేవాళ్ళం. దుల్దుమ్మ గౌండ్లోలు ఎలా ఉపయోగిస్తారు అనేది కూడా ఈ నవలలో రాశాను. ఎలా అంటే? మేము ఈత చెట్లు ఎక్కి కళ్ళు పారాడానికి చెట్టు ఎక్కి గీసి కుండలు పెట్టి వస్తాం. కుండ నిండడానికి చాలా సమయం పడుతుంది. కుండలు దొంగలు ఎత్తుకుపోవడం చాలా సార్లు జరిగింది. అప్పుడు ఆ కళ్ళు కుండలను దొంగల బారి నుండి కాపాడటానికి దుల్దుమ్మ కుండల చుట్టు కట్టి వచ్చేవాళ్ళం. ఇలా చాలా విధాలుగా దుల్దుమ్మ ఉపయోగపడుతుంది. ఇందులో ఎన్నో ఔషద గుణాలు కూడా ఉన్నాయి. మా గౌండ్ల వారి మీద

జరిగిన కుట్రలను మాకు ఎదురైన సమస్యల గురించి కూడా రాయడం జరిగింది. ఈ విషయం పై సమాచారం సేకరించడానికి వేయికి పైగా గ్రామాలను తిరిగాను. ఎక్కడ చూసిన ఈ ఇదే పరిస్థితి. అందుకే ఈ సమస్యలకు స్పందించి ఈ నవలను మేము కళ్ళు గీసే విధానాలను కూడా ఈ నవలలో స్పష్టంగా వివరించాను. మేము కళ్ళు గీసే విధానం కూడా ఒక శాస్త్రము లాంటిదె. మాకు కొన్ని ప్రత్యేకమైన పండుగలు ఉన్నాయి. వాటి గురించి కూడా వివరించాను. మా పూజా విధానాలు. గురించి కూడా ఈ నవలలో చెప్పాను. రేణుక ఎల్లమ్మ మా ఆరాధ్య దైవం. ఐదేండ్లకు ఒకసారి పట్నాలు వేసి ఎంతో ఘనంగా జాతర జరుపుతాం. ప్రతి సంవత్సరం ముంజకాయలు కోసే ముందు కాటమయ్యను పూజిస్తాం. కాటమయ్య గౌండ్లోళ్ళ దేవుడు. ఈ నవలను పద్దెనిమిది అధ్యాయాలుగా విభజించాను.

**మానస:** ***మీ కుటుంబ పరిస్థితులు బాలెక బొంబాయి వెళ్ళారు కదా అక్కడ మీరు ఎదురుకున్నా సమస్యల గురించి వివరించండి.***

**రచయిత:** ఆ రోజులు నిజంగా చాలా దారుణం. అక్కడ మద్యంను మొత్తం కల్తీ చేసి అమ్మారు. ఆ మద్యం వలన ఐదు నుండి ఆరుగురు చనిపోయారు. మళ్లీ వారు చినిపోయి దుకాణం దగ్గర వుంటే వారిపై ఎలాంటి సమస్య రాకూడదని చనిపోయినవారిని దూరాన తీసుకొని వెళ్ళేవారు. ఇలాంటి కల్తీ మద్యం అమ్ముతు చాలా ప్రాణాలను పోవడం చూసాను.

దీనికన్న నా కులవృత్తి చేసుకోవడంలో ఎంతో తృప్తి ఉంటుంది అని, అక్కడి పరిస్థితులు కూడా నచ్చక బొంబాయి నుండి తిరిగి వచ్చాను. నా వృత్తిని చేర్చుకొని కులవృత్తిని చేపట్టాను.

**మానస:** *కల్లులో ఎన్ని రకాలు ఉన్నాయి? దాని వలన ఏం ఉపయోగాలు ఉన్నాయి?*

**రచయిత:** కల్లులో చాలా రకాలు ఉన్నాయి. ఈత కల్లు, తాటికల్లు ఇలా. దీనిని ఒక ఔషధంగా భావిస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కల్లులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి.

**నితీష:** *మీకు సాహిత్యాలు రాయాలని ఎందుకు అనిపించింది? సాహిత్యంద్వారా ఏం తెలియజేయాలి అనుకుంటున్నారు?*

**రచయిత:** చూస్తున్నారుగా సమాజంలో, నేను నా నిజజీవితంలో జరిగిన గౌడవృత్తిలో జరిగిన అన్యాయాలను చూసి, అనుభవించాను మా కష్టాలను, మాపై అధికారం చూపించిన వారి తప్పులను తెలియజేయాలని సాహిత్యాలు రాయడం మొదలు పెట్టాను. నా మొదటికథ 'కులవృత్తి'. ఈ కథను నేను 5 సెప్టెంబర్ 2000 సంవత్సరంలో విశాల సాహితీ పురస్కారాన్ని అందుకున్నాను.నా మొదటి నవల 'బతుకుతాడు'' 2004 లో రాసాను. బతుకుతాడు అనే నవలలో నా జీవితం గురించి రాయడం జరిగింది. 2006 లో పేదోళ్ల బతుకులు, 2008 లో మా బతుకులు, 2011లో సర్పంచ్, 2015లో రచ్చబండ, 2017 లో కల్తీ బతుకులు ఇలా ఎన్నో

రచనలు చేసాను. 2022 ఈ రచనలు ఎందుకు అంటే గౌడులుఎదుర్కొంటున్న సమస్యలు, అందులో నేను ఒకడిని, వారి సమస్యలను నా సమస్యగా అనుకొని, నేను ఎదుర్కొన్న సమస్యలను అందరికి తెలియాలి అని, అధికారులు చెసిన తప్పులు వేలెత్తి చుట్టడానికి రాసాను.

**శ్రావణ కుమార్:** ***కల్తీ బతుకులు అనే నవల రాయడానికి మిమ్మల్ని ప్రేరేపించిన అంశం లేదా సంఘటన చెప్పగలరా?***

**రచయిత:** కల్తీ బతుకులు అనే నవల విదేశీ మద్యం అమ్మకందార్ల గురించే కాకుండా, గౌడవృత్తిలో జరిగే కల్తీ కల్లు ప్రభావాలను కూడా చూపిస్తుంది. ముందుగా మనం గమనించినట్లయితే విదేశీ మద్యం వలన కులవృత్తి అయిన కల్లుగీత మూలన పడుతుంది. ఆరోగ్యకరమైన కల్లును మానిపేయడం నేటి ప్రజలకు ఒకరకమైన సష్టం అనుకుంటే, అనారోగ్యానికి గురి చేసే విదేషి మద్యం తాగడం మరొక నష్టం. కాని ఇది ప్రజలు, ప్రభుత్వం ఆలోచించదు. విదేశి మద్యం వలన కులవృత్తి చేసుకునే వారికే కాకుండా, అది సేవించే సామాన్య ప్రజలు అనారోగ్యానికి గురయి జీవితాలు రోడ్డున పడుతున్నాయి. ఇది ప్రభుత్వం యొక్క మరియు అమ్మకందార్ల స్వార్ధ ప్రయోజనం తప్ప ఏమి లేదు, అందుకే వాళ్ళ స్వార్ధానికి ఎవరు ఎదురు తిరగలేరు. దానిని ఎదిరించలాంటే ఒక కలానికే సాధ్యమని నేను నమ్మాను. అందుకే 2022 లో కల్తీ బతుకులు అనే నవల రాసి, కల్తీ మందుల ప్రభావాలను ఇందులో చూపించాను.

కల్తీ అంటే కేవలం విదేశి మద్యమే కాదని, గౌడవృత్తిలో కూడా కల్లును కల్తీ చేసి అమ్మడం నేను గమనించాను. ఇటువంటి పరిస్థితికి కూడా నేను వ్యతిరేకిని. అందుకే నేను చేసే నా కులవృత్తివారైనా కల్తీ కల్లు అమ్మితే వారినికూడా ఈ నవలలో వారు చేసిన తప్పును ఎదురిస్తూ చూపించాను.

నా వైపు తప్పు లేనప్పుడు నిజాన్ని రాయడానికి నేను భయపడలేదు.అమాయకపు ప్రజల జీవితాలను నాశనం చేసే ఎటువంటి మద్యం అయినా, కల్లు అయిన తప్పు అనే నేను వాదిస్తాను. ఇలా నేను రాయడం వల్ల మా కలస్థుల నుండి, అమ్మకందార్ల నుండి నేను సమస్యలను ఎదుర్కుంటానని తెలిసినా నేను ఈ నవలను పూర్తి చేశాను. అనుకున్న విధంగానే సమస్యలను ఎదుర్కొని ఇప్పుడు ఇలా ఉన్నాను. నా రచనలు మాత్రం రాయడం ఆపలేదు.

నవలలో మరొక అంశం గమనించినట్లయితే గౌండ్ల వారిపై జమీందార్లు చేసే ఆగడాలను కూడా నేను చూపించాను. కల్తీ మద్యానికి అలవాటు పడిన ఒక జమిందారు, అమాయకుడైన గౌడకులస్థుడుని నిందించడం, కల్లు మండువ దగ్గర జమీందారు చేసే ఆగడాలను ఎదిరించినందుకు అతడిని కొట్టి, మళ్ళీ గౌడ కులస్థులపైనే నిందలు మోపి పెద్ద మనుషుల దగ్గర ఫిర్యాదు చేయడం మనం గమనిస్తాం. ఇలా నాటి నేటి సమాజంలో మనం కల్తీ జీవన విధానాల వలన మరియు కల్తీ పదార్థాల వలన కల్తీ బతుకుల మధ్య జీవనం సాగిస్తున్నాం. ఈ ఆలోచనే ఈ నవలకు పునాది అయింది. ఈ అంశమే నా నవలకు ప్రేరణ అని చెప్పొచ్చు. ప్రజల దృష్టికి,

ప్రభుత్వం దృష్టికి ఎక్కువగా రాని సమస్యల్లో కల్తీ అనే మహమ్మారి ఒకటి. దీనిని ఎలా అయినా ఎదిరించాలి. కాబట్టి ముందుగా ఇది అందరికి తెలవాలి అన్నదే నా ఆలోచన. దానికోసం పుట్టిందే ఈ నవల అని నేను అనుకుంటున్నాను.

**శ్రావణ కుమార్:** *గౌడ వృత్తుల కల్తీ కల్లు, కల్తీ విదేశీ మద్యం అమ్మకందార్ల ఆగడాలను ఈ నవల ద్వారా ఎదిరించినప్పుడు మీరు ఎదుర్కొన్న సమస్యలు ఏమిటి? మీకు ఎవరైనా సహాయపడ్డారా?*

**రచయిత:** ఈ నవల రాసినప్పుడు సమస్యలు రావొచ్చని నేను ముందే ఊహించాను. అయినా కూడా ఇలా రాయడానికి నాకు ధైర్యంగా నా కుటుంబ సభ్యులు ఉంటారనే నమ్మకం. నాకు సహాయం అంటే వాళ్ళు మా ఇంటి మీదికి వచ్చినప్పుడు మేము పోలీసు కంప్లైంట్ ఇచ్చినం. మాకు ఎస్సై నుండి మద్దతు లభించింది. మీరు న్యాయంగా ఉన్నారని మా వెనుక ఉండి నాకు ధైర్యంగా నిలిచారు. మా కుటుంబసభ్యులే కాకుండా పోలీసు వ్యవస్థ కూడా మాకు సహాయంగా నిలిచింది. దాని వల్ల వాళ్ళు మమ్మల్ని ఏం చేయలేకపోయారు. ఇటువంటి ఆదరణ లభించినప్పుడు ఇంకా దేనికి భయపడవలసిన అవసరం లేదనిపించింది.

**నితీష:** *ఇంతటి పేద కుటుంబంలో జన్మించి, జీవితంలో మీరు ఒడిదుడుకులను ఎదుర్కొని ఇలా రచనలను చేసే స్థాయి వరకు రావడానికి మీరు ఎలా కృషి చేశారు?*

**రచయిత:** మాది చాలా పేద కుటుంబం. మా తండ్రి కల్లుగీస్తే వచ్చే డబ్బులతోనే మా ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. అప్పుడు ప్రభుత్వ బడులలో మధ్యాహ్న భోజనం పథకం ఉండేది. ఆ పథకం కోసం బడికి పోయి 7వ తరగతి వరకు చదువుకున్నాను. తర్వాత ఇంట్లో పరిస్థితులు వలన నేను ఏదో ఒక పని చేసి కుటుంబానికి ఆసరాగా నిలవాలని అనుకొని బోంబాయి వెళ్ళాను. అక్కడ ఒక కల్లు దుకాణంలో ఉద్యోగంలో చేరాను. అక్కడ మొత్తం కల్తీ మద్యాన్ని అమ్మడం, దాని వల్ల చాలా మంది చనిపోవడం చూసి అక్కడ ఉండలేకపోయా. తిరిగి ఇంటికి వచ్చి మా కులవృత్తి ఆయిన కల్లుగీయడం మొదలుపెట్టా. అప్పుడు అంజనేయులు సార్ నా దగ్గరకు కల్లు తాగాడానికి వచ్చేవారు.

ఆయన నా గురించి తెలుసుకొని నన్ను చదువుకోమని ప్రేరేపించారు. ఇప్పుడు కూడా చదువుకోవచ్చని, చదువు పూర్తి చేయమని సలహా ఇచ్చాడు. అప్పుడు నాకు కూడా చదువుకోవాలనే ఆలోచన వచ్చింది. అలా నేను డిగ్రీ పూర్తి చేశాను. తర్వాత MA తెలుగు కూడా చేశాను. ఆ సమయంలో వేరే వాళ్ళ రచనలు, నవలలు చూసి నాకు కూడారచనలు రాయలనిపించింది. నేను చదువుకుంటున్న సమయంలో నాకు ఒక ఆలోచన వచ్చింది. చిన్ననాటి నుండి నేను గౌడు కులవృత్తిలో ఉన్న కష్టాలను, వారిపై జరిగే అన్యయం చూస్తూ పెరిగాను. ప్రభుత్యం పథకాలు రెవెన్యూ గ్రామాలకు తప్ప నగర శివారు గ్రామాలకు అందేవి కావు. వాటి గురించి ఎవరికి తెలియవు కూడా అయితే ఒక గ్రామంలోనే పరిస్థితి ఉందా లేదా

అంతటా ఇలాగే ఉంటుందా? అనే పశ్న వచ్చింది. అందుకోసం 70 గ్రామాలకు వరకు తిరిగాను. అందరిని అడిగి వారి గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి అని తెలుసుకున్నాను. అయితే వీటిని ఎదిరించి నేను పోరాడాలేను.

కాని దీని గురించి అందరికి తెలియాలి దానికోసం నేనేం చేయగలను అని ఆలోచించాను అప్పుడే నాకు ఈ సాహిత్య రచనలు చేయలని అనిపించింది. ఎటువంటి కల్పితాలు లేకుండా నిజాన్ని ఉన్నది ఉన్నట్టు రాయలని నిర్ణయించుకున్నాను. అలా ఈ రచనావ్యాసాంగాన్ని మొదలుపెట్టాను. మా గౌడకులవృత్తిలో కష్టాల గురించి మా మీద జరిగే రాజకీయాలగురించి, మా పండుగల గురించి ఇలా చాలా నవలలు రాసాను. అందులోను పాత్రలను నీది జీవితంలో ఉన్న వారి పేర్లనే పెట్టాను. ఎందుకంటే అది కల్పిత కథ కాదు కాబట్టి. మా తల్లిదండ్రులు, భార్య, తమ్ముళ్లు నాకు ఈ విషయంలో అండగా నిలబడ్డారు. రచనలు రాయవద్దని నన్ను ఎప్పుడు వ్యతిరేకించలేదు. అయితే నవలలు అయితే రాసాను కాని వాటిని అచ్చు వేయడానికి నా దగ్గర సరిపడా డబ్బులు లేవు. అప్పుడు నా భార్య సత్తవ్వ బీడీలు చేస్తూ వచ్చిన డబ్బులను నా నవలలు ముద్రించేందుకు సహాయపడింది. అలా నా నవలలను అచ్చువేయించాను. నేను రాసే నవలలు కొంతమందికి నచ్చేవి కావు ఎందుకంటే అవి నిజాలు కాబట్టి. మా కుటుంబం తప్ప అందరూ నా నవలలను, నన్ను వ్యతిరేకించేవారు. నాతో ఇలాంటి రచనలు చేయకూడదని వాదించేవారు.అప్పటి పోలీసువారు నాకు అండగా ఉన్నారు. దాంతో ఎవరికి నాతో వాదించే

ధైర్యం లేదు. అలా నా నవలల వల్ల విమర్శలను ఎదుర్కొన్నాను. అయిన సరే నిజాన్ని చెప్పినప్పుడు ఇటువంటివి జరుగుతాయని నా ప్రయత్నాన్ని ఆపకూడదని నిర్ణయించుకొని ఇంకా నవలలు రాస్తునే ఉన్నాను.

**మిత్ర:** *మీరు రాసిన పుస్తకాలలో మీకు నచ్చిన పుస్తకం ఏది ?*

**రచయిత:** బతుకుతాడు. ఎందుకంటే నా జీవితం ఆధారంగా తీసుకొని రాసిన పుస్తకం బతుకుతాడు. నా కులవృత్తి గురించి తెలియజేసే పుస్తకం. నా మొదటి నవల బతుకుతాడు 2004 లో తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో, మిగతా రూపాయలు బి. ఎన్ రాములు పెట్టుకొని అచ్చు వేయించారు. మొదటి పుస్తకం బతుకులాడు నవలలో ప్రధాన పాత్రలు నారాయణ గౌడ్, లచ్చవ్వ వీరు నా తల్లిదండ్రులు. వారితో పాటు నేను కూడా ఒక పాత్రనే ,సమాజం గురించి రాయాలనుకున్నప్పుడు మన గురించి ఆలోచించాలి. ఎందుకంటే మనం కూడా సమాజంలో ఒక భాగమే. నాకు నచ్చిన నవల 'ఎవరిది అడవి' నవల చదివిన తరువాత ఎవరిది తాటిచెట్టు అనే ప్రశ్న పుట్టింది.ఆ ప్రశ్నలోంచే బతుకుతాడు పుట్టింది. వాస్తవ జీవితాల గురించి కథలు ఎలా రాయవచ్చో తెలుసుకున్నాను.

బతుకుపోరు నవల నుంచి మన జీవితాన్ని నవలలాగా ఎలా రాయవచ్చో తెలుసుకున్నా. బతుకు పుస్తకం నవల ద్వారా ఎన్ని సంవత్సరాల కాలాన్ని రాయవచ్చో

తెలిసింది. మా బతుకులు పుస్తక రూపంలో చూపితే ఎలా ఉంటుందోనని చూపెట్టాలి అని అనుకొని రాసిన పుస్తకం బతుకుతాడు .

**మిత్ర:** ***మీ నిజ జీవితంలో పుస్తకాలు రాస్తున్నారుగా, అవి రాస్తున్నా అని కల్లు గీయడం ఎందుకని మీకు అనిపించలేదా?***

**రచయిత:** లేదు. అనిపించలేదు. ఎందుకంటే మా తాత మా నాన్న గారు చేసినపని నేను కూడా చెయ్యాలి కదా! మనం చేసే పనిలో ఆనందం ఉండాలి, బాధ కాదు. ఇప్పుడు నేను పరీక్షలు రాస్తే ఉద్యోగాలు వస్తాయి, ఇస్తాము అని కూడా చాలా మంది అన్నారు. కానీ నాకు వద్దు, నాకు నేను చేసే పనిలో ఆనందం ఉంది. అది చాలా పెద్ద స్థాయిలో ఉండాలి అని లేదు. నాకూ కల్తీ బతుకులు, కల్తీచేయడం ఇష్టం లేదు, నా కులవృత్తులను కాపాడడం వాటికి విలువ ఇవ్వడం. నా వృత్తి నాకు బాధ్యత. నేను మాత్రం అటూ ఆ పని, ఇటూ ఈ పని రెండూ ఇష్టంతో చేస్తున్నాను. నేను ఉన్నంత వరకు కల్లు గీయడం మరిచిపోను. కల్లు గీయండం వదిలిపెట్టను. నేను చేసే పనిలో న్యాయం ఉండాలి, తృప్తి ఉండాలి. నేను ఇప్పుడు చేసే పనిలో తృప్తి ఉంది. అది చాలు నాకు. పుస్తకాలు రాస్తూ, కల్లు గీసుకుంటూ ఉంటాను.

## భావి పరిశోధనకు సూచనలు

సామాజిక జాడ్యాలనే సాహిత్యాంశాలుగా మలిచి సామాజిక అభ్యున్నతికోసం పాటుపడుతున్న రచనలపై పరిశోధనలను కొనసాగించాలి. అంతేగాక వృత్తి పదాలను సంరక్షించే చర్యలు చేపట్టాలి.

డిజిటలైజేషన్ యుగంలో గ్రామీణ భాషా సాహిత్యాన్ని, కళలను కాపాడుకొనే విధంగా మరియు వాటిపై పరిశోధనలను జరపడానికి కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. గ్రామీణ ఉత్పత్తులకు ఆర్థిక ప్రాధాన్యం లభించే విధంగా చర్యలు చేపట్టడానికి కావాల్సిన పరిశోధనా విధానాలను రూపొందించాలి. కల్లు లో గల ఔషధగుణాలపై మరిన్ని పరిశోధనలు చేయాలి. మరుగున పడిపోతున్న వివిధ కులవృత్తుల పై వచ్చిన రచనలను సేకరించి ప్రచురించాలి. కులవృత్తులలో ఇమిడి ఉన్న భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలియజేసేవిధంగా పరిశోధనలను కొనసాగించాలి. కులవృత్తులపై రచనలను చేసిన గుర్తింపులేని కవులపై పరిశోధనలను చేయాలి. కులవృత్తులవారిపై ఆధారపడ్డ ఉపకులాల సంస్కృతి, కళలు, చారిత్రకాంశాలపై విస్తృతమైన పరిశోధనలు చేయాలి.

## ముగింపు

శ్రీనివాస్ గౌడ్ నేటికి కులవృత్తిచేసుకుంటూ బతుకెళ్ళదీస్తున్న పీడిత వర్గానికి చెందినవాడు. ఆయన సమాజంలో, సాహిత్యంలో తమ స్థానం ఏమిటని ప్రశ్నించే రచనలు చేస్తున్నాడు. ఇలా తెలుగు సాహిత్యంలో నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ ఒక కొత్త సాహిత్య చరిత్ర సృష్టిస్తూ ముందుకు సాగుతున్నాడు. గౌడకులవృత్తి చేస్తూ తెలుగు సాహిత్యంలో స్వీయ చైతన్యంతో, స్వీయ చరిత్రనే సాహిత్యంగా మలుస్తున్నాడు. ఈయన రచనలు బీసీ సాహిత్య ఉద్యమంలో ఒక మైలురాయిగా చెప్పవచ్చు. కాకతీయ యూనివర్శిటీకి చెందిన ఓ విద్యార్థిని శ్రీనివాస్ గౌడ్ జీవితం సాహిత్యం అనే అంశముపై పిహెచ్.డి పరిశోధన చేస్తూ ఉండడం గొప్ప విశేషం. అక్షరాలు రాయలేని స్థితి నుండి అక్షరాలకు పట్టాభిషేకం చేసిన ఆయిన జీవితం ఇతరులకు ఆదర్శం.

గౌడుల జీవితాలపై ఆధునికత, ప్రపంచీకరణ ఎలా పంజా విసిరిందో తెలిపే అరుదైన కథల, నవలల రచయిత నేరెల్ల శ్రీనివాస్ గౌడ్. సమాజంలో వీరవిహారం చేసే కల్తీ వస్తువులు, గౌడుల జీవన విధానం మానవ సంబంధాలు మొదలైన అనేక విషయాలు ఈయన రచనల్లో కనిపిస్తాయి. ఈయన రచనలు సమాజానికి రన్నింగ్ కామెంట్ అని చెప్పవచ్చు. నేడు పాలు, పెరుగు, నూనే మొదలైనవన్నీ కల్తీ చేస్తున్నారు. కొందరు వారి స్వలాభం కోసం కల్తీచేసి ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ రోజుల్లో కల్తీ చేసే వారి తప్పులను దాచి ఇతరుల తప్పులని ఎత్తి చూపుతున్నారని రచయిత చురకలు అంటించాడు.

స్త్రీ ప్రేమ ఒక ప్రవాహం లాంటిదని ఎలా అంటే అది తల్లి తండ్రి మీద నుంచి భర్త మీదకు చివరకు పిల్లల మీదకు పోతుందని అందులోని స్వచ్ఛతను చూపించాడు. ఒక కష్టం తర్వాత వచ్చిన సుఖం, ఒక దుఃఖం తర్వాత వచ్చిన ఆనందంలో నిజమైన సంతోషం ఉంటుందని చెపుతాడు. కల్లు గీసే వృత్తిలో ఉన్న సామాన్య సాధక బాధకాలను, వృత్తి మూలాల్లోని వర్తమాన భూత భవిష్యత్ అల్లకల్లోల కడగండ్లను అద్దం పట్టేలా నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తన రచనల్లో చిత్రీకరించాడు. గౌండ్లోల్ల కష్టాలను స్త్రీల సమస్యలను వారి మానసిక వేదనను కండ్లకు కట్టినట్లు చిత్రీకరించాడు.

వీరి రచనల్లో గౌడుల జీవన విధానాన్ని తెలియజేస్తూనే పల్లెటూరులోని భూస్వాములు, పెద్దమనుషుల మనస్తత్వాన్ని చిత్రీకరించాడు. ఈయన రచనలు కనబడని కుట్రలపాలైన గౌడ జీవితాలను పలు కోణాల్లో విశ్లేషిస్తాయి. తన జాతి వెతలను తెలిపేందుకు కలం పట్టిన నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ స్వయంగా గీత వృత్తికారుడు. రోజూ తాటి, ఈత చెట్లెక్కి మండువాలో కల్లు అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్న శ్రమజీవి. తన భార్య సత్తెమ్మ బీడీలు చేస్తూ వచ్చిన పైసలతో చిట్టీలు కట్టి ముద్రణకు డబ్బులు సర్దుతుందంటే సమాజం పట్ల వారికున్న భాధ్యత చిత్తశుద్ధి అర్థమౌతాయి. నేటి సమాజానికి వీరొక గొప్ప ఆదర్శం. జగిత్యాలకు రెండు కిలోమీటర్ల దూరంలోని హన్మాజిపేట గ్రామ నివాసి అయిన శ్రీనివాస్ గౌడ్ తన దుల్దుమ్మ అనే నవలకి

అవార్డ్ తీసుకుంటూ తన కులానికి, కులవృత్తికి, తాను పుట్టి పెరిగిన గ్రామానికి, జగిత్యాలకు ఎనలేని కీర్తి తెచ్చాడు. వీరి కృషి ఎందరికో స్ఫూర్తి.

## ఆధార రచనలు


1. కలమెత్తిన గీత కార్మికుడు, బి. నర్సన్, మన తెలంగాణ ఎడిటోరియల్, 14.02.2023, https://www.manatelangana.news/kallu-geetha-karmikulu-in-telugu/
2. గౌడ జీవన పురాణం 'దుల్దుమ్మ, పుస్తక పరిచయం, మన తెలంగాణ, కలం, 23.10.2023, https://www.manatelangana.news/duldumma-novel-written-by-nerella-srinivas-goud/
3. ఉత్తమ నవలగా నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ "దుల్దుమ్మ, BREAKING NEWS *tv*, https://breakingnewstv.co.in/duldumma-by-nerella-srinivas-goud-as-the-best-novel/
4. సమాజాన్ని మేల్కొల్పే రచనలు చేయాలి, టిఎస్‌పీఎస్సీ చైర్మన్ బి. జనార్ధన్‌రెడ్డి, నమస్తే తెలంగాణ, 15.02.2023, https://www.ntnews.com/hyderabad
5. మా బతుకులు, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ పల్లవి గ్రాఫిక్ జగిత్యాలు, 2009
6. దుల్దుమ్మ, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీ దత్తసాయి గ్రాఫిక్, జగిత్యాల, 2017
7. కల్తీ బతుకులు, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీరత్తసాయి గ్రాఫిక్స్, జగత్యాల, 2022

8. సర్పంచ్ (కథల సంపుటి), నెరెల్ల శ్రీనివాస్ గౌడ్, పల్లల్లి గ్రాఫిక్ జగిత్యాల, 2011

9. Gouda Vruthi Hakkulu - Abhividade, Nerelle Swing hal Project Report, Dr. BRAOU, Hyderabad, 2021-22

*****

# అనుబంధం

"నా భార్య బీడీలు చేసి కూడబెట్టిన పైసలతో 'దుల్దుమ్మ' పుస్తకం ముద్రించాను"

తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ నవలా పురస్కార గ్రహీత


శ్రీ నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ గారితో .. **మూసీ ముచ్చట**










నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్







నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్ నివాసం, కుటుంబం... భార్య: సత్తవ్వ, పిల్లలు: రమేష్, స్వాతి, సంగీత




పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
లలిత కళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్
సాహితీ పురస్కార పత్రం

